ప్రజాశక్తి

Vol. 2, no. 2

(Jan. 20, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 2

(Jan. 20, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

8 పేజీలు : 0-1-6

PRAJA SAKTI

Regd. No. M. 4486

:: సంపాదకవర్గం ::
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తుమ్మల వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

ప్రజాశక్తి

అంతర్జాతీయ పార్టీగాం
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 2 | బుధవారం 20-1-43 బెజవాడ | సంచిక 2

★ ఐక్య ప్రజారాజ్య స్థాపకుడు, మన లెనిన్

జనవరి 21. పంతొమ్మిదేళ్ళ క్రితం, 1924 వ సంవత్సరంలో, జనవరి 21 వ తేదీన లెనిన్, మానవ జాతి చరిత్రలో ఒక కొత్త యుగాన్ని ప్రారంభించిన యుగ పురుషుడు, మనల్ని విడిచిపోయాడు. ఆనాటి నుండి ప్రపంచంలోని కష్టజీవులకు అభివృద్ధి కాములకు, జనవరి 21 వ తేదీ ఒక పవిత్ర దిన మయింది. ఆదినం ప్రపంచంలోని అస్వతంత్రి కార్మికులు, కర్షకులు, తమ స్థితిగతుల్ని పర్యాలోకనం చేసుకొని, ఇక మీదట వాటిని ఇంతో అంతో బాగు చేసుకోడానికి దీక్ష వహిస్తారు. లెనిన్ తమపై విడచిన విప్లవవిధుల్ని మరొకసారి జ్ఞప్తికి తెచ్చుకొంటారు.

చరిత్రలో ఎందరెందరో మహాపురుషులు పుట్టారు, గిట్టారు. కాని, వారిలో ఎవరికీలేని ఘనత, అమరత్వం లెనిన్ పొందాడు. మార్క్సు యొక్క ప్రధాన సిద్ధాంతాలను ఇతడు కొత్త శకో, సామ్రాజ్యవాదయుగంలో, అన్వయించి పనిచేశాడు. దాని ఫలితంగా, ప్రపంచ లో 6 వ భాగంలో సామ్యవాదం స్థాపి మయింది. కోటాను కోట్ల కష్టజీవులకు లెనిన్ ఎంతో ప్రియతముడయాడు.

తక్కిన నాయకుల్లాగ కాకుండా, లెనిన్ సమాజ జీవనాన్ని పరిశోధించి, దాని లోతుపాతుల్ని, దాని పోకడలను గ్రహించాడు. ఇలా గ్రహించిన విషయాలను ఆధారంగా తీసుకొని, విప్లవమార్గంలో సమాజాన్ని నూతన దశకు తీసుకుపోడానికి కొత్త సూత్రాలు అల్లి, కొత్త పోకడలను చూపించాడు. ఈవిధంగా తనకు, తన సిద్ధాంతాలకు, ప్రజలకు గాఢమైన, విన్ని హిత సంబంధం ఏర్పరచుకొన్నాడు. అందువల్లనే, లెనిన్ పద్ధతులు అన్నిదేశాల్లోను, అన్ని కాలాలందు విప్లవనాయకులకు ఒక పెద్ద ఆయుధాగారంగా ఉపయోగపడుతున్నాయి. ఈ పద్ధతులను సృష్టించడంలోనే లెనిన్, తన గురువయిన మార్క్సు సిద్ధాంతాలకు కూడా కొత్త జీవం పోసి, మెరుగులు దిద్దాడు.

ప్రజలపై విశ్వాసం

లెనిన్ ఈపనిని చేయగలగడానికి, ప్రజాసామాన్యం అంటే అతనికిగల అపారమైన విశ్వాసం, వారిలో ఇమిడియున్న నిర్మాణశక్తులపై నమ్మకమే ముఖ్య కారణాలు. విప్లవావేశంలో కొట్టుకుపోయి, ప్రజలు ఎంత విధ్వంసానికి ఒడిగట్టుకుంటారో అని భయపడే నామమాత్ర ప్రజానాయకులను అతడు అసహ్యించుకున్నంతగా ఇంకెవ్వరూ అసహ్యించుకొని వుండరు. "కార్మిక కర్షకుల వర్గచైతన్యం, వారినెప్పుడూనిర్మాణయుక్తమైన విప్లవమార్గంలోనే నడిపిస్తుందని ఆయన పూర్తిగావిశ్వసించేవాడ"ని స్టాలిన్ రాశాడు. ఈఅంశాలే అతనికింత అమరత్వాన్ని, కార్మిక కర్షకుల భక్తి విశ్వాసాలను చేకూర్చాయి. లెనిన్‌కి, ఇతరనాయకులకు సిద్ధాంతులకు వున్న ముఖ్య భేదం కూడా ఈ అంశాల్లోనే వుంది. ఊహాజనిత సిద్ధాంతాలను రంగంలోకి తీసుకు వస్తారు కొందరు సిద్ధాంతులు. ఆసిద్ధాంతాలను వివరించడానికి మానవ సమాజాన్ని ఒక వుదాహరణగా తీసుకుంటారువీరు. ఇలాంటివారికి లెనిన్‌కి మహాసముద్రాలు మధ్య వున్నాయి. వీరు, తమ సిద్ధాంతాలకు సమాజపరిస్థితులకు ఎక్కడయినా సరిపడకపోతే, సమాజంలోనే ఏదో లోపం వుందంటారు కాని, తమలోపాన్ని గుర్తించరు. 'పొరపాట్లు వస్తాయి, వాటినుంచి మనం గుణపాఠాలను నేర్చుకోవాలి.' అనే లెనిన్ సూత్రం వీరికి అమడలదూరం. తమ సిద్ధాంతాలే మానవ సంఘానికి వేదవాక్కులని వీరి ధోరణి. మానవసంఘమే మనకు పాఠాలునేర్పే అయ్యవారని లెనిన్ భావం.

రాజకీయాలు : ప్రజలు

"కార్మికులకు రాజకీయాలతో పనిలేదు: రాజకీయాలు మన సొమ్ము. వారిదైనందిన సమస్యలను పరిష్కరించుకునేలా వారిని నడుపుతూ, ఆలా వారి స్థితిని క్రమక్రమంగా అభివృద్ధి పరుద్దాం. ఆవిధంగా, శాంతంగా సాఫీగా, సామ్యవాదాన్ని తీసుకొద్దాం" అని ఆరంభంలో రష్యాలోనే కొందరి నాయకుల వాదం. కాని లెనిన్ దారి వేరు. అతనికి ప్రజలన్నా, విప్లవాలన్నా భయం లేదు. అందువల్లనే, దైనందిన సమస్యలతో రాజకీయాలను పెనవేసి, ఆసమస్యల పరిష్కారంతో పాటు రాజకీయ చైతన్యాన్నికూడా లెనిన్, అతని అనుచరులయిన బోల్షివిక్కులు, కార్మికులకు ప్రజాసామాన్యానికి చేకూర్చేవారు. ప్రతిసమస్యా పరిష్కారంతోనూ, కార్మిక కర్షక లోకం రాజకీయరంగంలో ఒకడుగు ముందుకు వేస్తుండేది; విప్లవాన్ని కొంత సమీపిస్తూ వుండేది.

విప్లవానికి పూర్వం వుండిన లెనిన్ ఈ వైఖరి, విప్లవం జయప్రదమైన తరువాత, 'ప్రతివంటకత్తె కూడా రాజ్య పరిపాలనా సామర్థ్యంకలిగి వుండాలి' అనే నినాదంగా పరిపక్వంచెందింది.

ప్రజారాజ్యాన్ని స్థాపించాలనుకునే నిజమైన ప్రజానాయకుల పంథా ఇదే అని వేరే చెప్పాలా!

జయాపజయాల్లో

చరిత్రలో ఒక దశ అంతరించి, రెండోదశ ప్రారంభమౌతూన్న రోజుల్లో లెనిన్ రాజకీయ రంగంలో అడుగుపెట్టాడు. పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదంలోకి పరిపక్వం పొందడం పూర్తిఅయి, ఇక కార్మిక కర్షక విప్లవాలు ప్రారంభంకాగల అవకాశాలు, అవసరం ఏర్పడినదశ అది. మానవ జాతి శాశ్వత శాంతి సౌఖ్యాలను అనుభవించాలంటే, మానవ సమాజంలో అత్యధిక భాగమయిన కార్మికకర్షకులే ప్రపంచ స్థితిగతులకు అధినాథులు కావాలనే విప్లవసూత్రాన్ని గుర్తించి, ఆ ఆశయసిద్ధికే జీవితాన్ని అంకితంచేశాడు లెనిన్. తన కృషికి మార్క్సు సిద్ధాంతాలను ఆధారంగాతీసుకొన్నాడు. అటంకాలకు అదరక, అపజయాలకు బెదరక, వాటినుండే గుణపాఠాలను నేర్చుకుంటూ, రష్యన్ కార్మికలోకాన్ని ముందుకు నడిపాడు. 1906 లో స్టాక్‌హోమ్‌లో జరిగిన రష్యన్ సోషల్ డెమాక్రటిక్ పార్టీ కాంగ్రెసు లో బోల్షివిక్కులు ఓడిపోయారు. ఆఓటమి లెనిన్ అనుచరుల్లో చాలమందికి నిరుత్సాహంకలిగించింది. అదికనిపెట్టాడు లెనిన్. వళ్లుబిగబట్టి, "బెదరిపోవద్దు కామ్రేడ్స్! న్యాయం



"దేశ, జాతి, భేదాలు అంతరించి, విశ్వమానవజాతి అంతా ఒకే జాతిగా నేర్పడాలంటే ఆరంభంలో అస్వతంత్ర జాతులకు స్వయం నిర్ణయహక్కు, విడిపోయే హక్కు అవసరం."

— లెనిన్.

మన పక్షంలో వుంది. మనమే తప్పకుండాజయిస్తాం!' అని గర్జించాడు. రెండో సంవత్సరంజరిగిన సభలోనే లెనిన్ పార్టీ జయపొందింది. అనుచరులంతా వుత్సాహంతో పొంగిపోయారు. మళ్ళీ లెనిన్ వాడి చూపులతో వారిని సమీపించాడు. అముందు సంవత్సరం హెచ్చరించినకంఠస్వరంతోనే, 'కామ్రేడ్స్ విజయంతో పొంగిపోయి, మనం పరవశులంకాకూడదు. ఈవిజయాన్ని స్థిరపరచుకోవాలి.' అని హెచ్చరించాడు. ఈమాటలు ఆనాటినుంచి ప్రపంచంలోని బోల్షివిక్కులందరికీముఖ్య సూత్రాలయాయి. లెనిన్ ఈవిధంగా జయ, అపజయాలలో సమాన స్థైర్యాన్ని కనబరుస్తూ విప్లవ సారధ్యాన్ని సాగిస్తూ వచ్చాడు.

దూరదృష్టి - సాహసం

విప్లవ కార్యక్రమాన్ని నిర్వహించడంలో అతను కనబరచిన దూరదృష్టి, ఎత్తుగడల్లో చూపిన సాహసాలు అతని ముఖ్యస్నేహితులకూడా ఆశ్చర్యాన్ని కలిగించేవట.

ఉదాహరణకు నవంబరు విప్లవ రోజులు చూడండి. అప్పటికి యుద్ధరంగంలోను, దేశంలోను వున్న విషమ పరిస్థితులకు కార్మికులు, కర్షకులు, సైనికులు ఆందోళన పడుతున్న రోజులవి. శాంతి, శాంతి, అని వాళ్ళంతా ఎలుగెత్తి ఆక్రోశిస్తున్న రోజులు ఇటు పెట్టుబడిదారులు, మిలిటరీ నాయకులు, యుద్ధాన్నింకా కొనసాగించడానికి కృషిచేస్తున్నారు. అలాంటప్పుడు విప్లవానికి శంఖం వూదాడు లెనిన్. ఎంతటి సాహసం, ఎంత దూరదృష్టి వుందో చూడండి. విప్లవం తాత్కాలికంగా అశాంతి, అల్లకల్లోలాలను కలిగించినప్పటికీ, పెట్టుబడిదారుల, మిలిటరీ నాయకుల, పన్నాగాలను సాగనీయకుండా చేయడానికి కార్మిక కర్షకలోకం, సైనికులు, విప్లవంలో చేరుతారనే దూరదృష్టి అతనికుంది. యుద్ధరంగంలో చిక్కుకొన్న ఇతర యూరప్ రాజ్యాల ప్రజలుకూడా విప్లవావేశంతో పైకి లేస్తారని, అదను విప్లవం ఫలితంగా రష్యా రాజ్యంలో సోవియట్ ప్రజారాజ్యాలు ఏర్పడతాయని గ్రహించగలిగాడు. ఆ తరువాత జరిగినఘటనలు ఇదెంత యదార్థమో రుజువుచేశాయి. లెనిన్‌లోని ఈవిశేషాన్ని గ్రహించే అతని అనుచరులు ఎలాంటి, ఆపదలు వచ్చినా, అపజయాలు కలిగినా ఆత్మవిశ్వాసాన్ని, మనోనిబ్బరాన్ని ఎప్పుడూ పోగొట్టుకోలేదు.

కృషి ఫలితం

దాని ఫలితంగానే ఈనాడు ప్రపంచంలో ఆరవ భాగంలో సోషలిస్టు ప్రజారాజ్యం వెలుస్తూంది. ప్రపంచంలో అన్నిదేశాల్లోనూ బోల్షివిక్కు పార్టీలు ఏర్పడి విస్తరిస్తున్నాయి. ఆనాడు దైనందిన సమస్యా పరిష్కారంతోపాటు రాజకీయ పరిజ్ఞానంలో కూడా పరిపక్వం పొందుతూవచ్చిన ప్రజలే ఈనాడు, ఇతరదేశాలేవీ ఎదుర్కొనలేని నాజీ మిలిటరీ వ్యూహాల్ని ఎదుర్కొని చిత్తుచేయగలుగుతున్నారు. ప్రపంచ శ్రమ జీవులకు, అస్వతంత్ర అనాథులకు ఆశాజ్యోతిని, ఆత్మ విశ్వాసాన్ని ఇస్తున్నారు; లెనిన్ కృషిని కొనసాగిస్తున్నారు. 'రష్యాలో సోవియట్ రాజ్యం యేర్పడడం చరిత్రలో కొత్త యుగానికి తొలిపలుకు మాత్రమే. ప్రపంచ సామ్యవాద విప్లవాలకు, ప్రజారాజ్యాల స్థాపనకు ఇది మొదటిమెట్టు మాత్రమే' అన్న అతని జోస్యంకూడా ఫలించకతప్పదు.

ఈనాడు

ఈ రోజున సామ్రాజ్యవాదం రెండు ముఠాలుగా చీలిపోయింది. ఒక ముఠా (అక్షరాజ్యాలు) ప్రపంచాధిపత్యం కోసం విశ్వశాంతి, సోవియట్ యూనియన్ మీద విరుచుకుపడింది; ప్రజాశక్తులకు ప్రధాన శత్రువయింది. రెండవ ముఠా (అమెరికా, బ్రిటనులు), తన సామ్రాజ్యాన్ని నిలబెట్టుకోవాలనే వుద్దేశ్యంతో, ఈ శత్రుత్వాన్ని అవకాశంగా తీసుకొని, ప్రజాశక్తుల అండ చేసింది. ఈ ముఠా నానాటికి ప్రజాశక్తులకు లొంగవలసి వస్తూంది. ఈ విధంగా విప్లవశక్తులు నానాటికి బలపడుతూన్న రోజులివి. ఇది కూడా లెనిన్ దూరదృష్టికి మరొక నిదర్శనం. ఇది ఇలావున్నప్పటికీ, ఈనాడు పరాకుచేస్తే ప్రజాశక్తులు సాధించిన సర్వస్వం మట్టిపాలుకాగల ప్రమాదం మనల్ని ఎదుర్కొంటున్న రోజులివి. లెనిన్ చూపిన దూరదృష్టి, సాహసం, ప్రజాసామాన్యంపట్ల విశ్వాసం, మరింతలుగ చూపవలసిన రోజులివి.

(తరువాయి 3 వ పేజీ)

—కామ్రేడ్—

తాపీ మోహన్ రావ్

ప్రజాశక్తి

20-1-1943 బుధవారం

భీమవరం శిక్షలు

ప్రభుత్వం ఇండియా రక్షణ చట్టంక్రింద స్పెషల్ మేజస్ట్రేటులను నియమించింది. పోలీసులకు హద్దూ పద్దూలేని అధికారాలు యిచ్చింది. నాయకులను అరెస్టుచేయుటచే కల్గిన ఉద్రేకంవల్ల, బ్రిటిషు సామ్రాజ్యవాదుల రెండువందల సంవత్సరాల నిరంకుశ పరిపాలన ఫలితంగా ఏర్పడిన ద్వేషం వల్లను, శాసన వ్యతిరేక కార్యాలు జరుగుతున్నాయి. ఇవి చేసేది ఏకొద్దిమంది మాత్రమే కావచ్చు. ఐనా, పోలీసుల చేతుల్లో అధికారముంది కాబట్టి, ఎవరినో కొందరిని అరెస్టు చేసి కేసులు పెడుతున్నారు. నేరాలు ఆరోపించడంలో యుక్తాయుక్త విచక్షణజ్ఞానం ఏమాత్రంలేదు. ప్రస్తుత శాసనోల్లంఘనకు వ్యతిరేకులైన కమ్యూనిస్టులపై అనేక కేసులు రుద్దబడుతున్నాయి. అనేక కేసులలో ఎట్టి సాక్ష్యం లేకనూ, ఉన్నదికాస్తా స్వకపోలకల్పిత మగుటచేతనూ, అవి అప్పీళ్ళలో కొట్టివేయబడుతున్నాయి.

ప్రభుత్వం స్పెషల్ మేజస్ట్రేటులచే రెండుయేండ్లలోపు శిక్షవిధింపబడినవారికి అప్పీలుచేసికొనే అధికారం తొలగిం చుతూ కూడా శాసనంచేసింది. దీనితో అన్యాయంగా పోలీసులచే నేరాలు ఆరోపించబడినవారికి తమనిర్దోషత్వాన్ని హైకోర్టులలో రుజువుచేసికొనే స్వల్ప అవకాశంకూడ పోయింది. మేజిస్ట్రేటులు ఎగ్జిక్యూటివ్ ఉద్యోగస్తులు. తమఉద్యోగానికి, ప్రమోషనులకు, పై ఉద్యోగుల మెహర్బానీకొరకు, ఎదురు చూడవలసినవారు. అందుచే వీరినుండి రాజకీయకేసులలో ముద్దాయిలకు సాధారణంగా న్యాయం జరుగుట కల్ల. అప్పీలు అవకాశాన్ని సంకుచితపరచే డిఫెన్సు చట్టంద్వారా జరిగే అన్యాయాన్ని స్పష్టపరచడానికి పైసంగతి ఉదహరించ బడింది.

భీమవరం అల్లరులకేసులో స్పెషల్ మేజిస్ట్రేటు, ముద్దాయిలకు 2 సంవత్సరాల కఠినశిక్ష, జరిమానాలు, కొరడాదెబ్బలు, కూడ విధించాడు. ముద్దాయిలలో భూపతిరాజు సుబ్బరాజుగారి వంటి ప్రముఖ కాంగ్రెసువాదులున్నారు. అరాజకోద్యమానికి పూర్తివ్యతిరేకి అయిన కామ్రేడ్ గొట్టుముక్కల వెంకట్రామరాజు కూడ వున్నాడు. వీరందరికి పై కఠినశిక్షలు విధించబడ్డాయి. ఇవి స్పెషల్ మేజిస్ట్రేటు విధించిన శిక్షలగుటచే, అప్పీలుకు అవకాశంకూడా లేదనితెలుస్తొంది.

కామ్రేడ్ గొట్టుముక్కల వెంకట్రామరాజు కమ్యూనిస్టు. అరాజకానికి దారితీసే అల్లరులకు పూర్తిగా వ్యతిరేకి. అల్లరులు జరిగిన ఆగస్టు 17 వ తేదీన భీమవరంలో లేనేలేడు. తన స్వంతగ్రామమైన ఎండగండిలోనే వున్నాడు. ఈ కామ్రేడ్‌పై కేసు రుద్దబడి శిక్షకూడ విధించబడింది అంటే, డిఫెన్సు చట్టక్రింద జరుగుతున్న నిరంకుశ పరిపాలనకు హద్దు లేదని స్పష్టపడుతోంది.

భూపతిరాజు సుబ్బరాజుగారు భీమవరం తాలూకా ప్రజా నాయకులలో ఒకరు. అల్లరుల సందర్భంలో ప్రజలను సర్దడానికి, అరాచకోద్యమంగా అవిమార్పు చెందకుండా ఆపుజేయడానికి, అరోజున సర్వవిధాల కృషిచేశారు. అట్టివారికి పై శిక్షలు విధించడంలో సబబు ఏమి లేదు. సుబ్బరాజుగారి వంటి ప్రజలందరిచే గౌరవింపబడే నాయకులకు కొరడాదెబ్బల శిక్షయా? విచక్షణాజ్ఞానమున్న ఏప్రభుత్వమూ యీపని చేయజాలదు.

అంతేగాక, నాగరిక ప్రభుత్వాలు ఏనాడో యీదెబ్బల శిక్షను రద్దుచేశాయి. అనాగరికులలోనూ, మధ్యయుగంనాటి నిరంకుశ పాలనలోను, అలాంటి శిక్షలు అక్కడక్కడ జరిగేవి. నేడు ఫాసిస్టుదుండగీడుల పరిపాలనలో జరుగుతున్నాయి. కాని ప్రజాస్వామిక సూత్రాలకోసం యుద్ధంచేస్తున్నామని చెప్పుకొంటున్న బ్రిటిషుప్రభుత్వంక్రింద యిలాంటి శిక్షలు క్షంతవ్యం కాదు. ప్రజలలో బ్రిటిషుప్రభుత్వం మీద, మిత్రరాజ్యాలపైన, ప్రబలమైన ద్వేషం పెరిగి, తద్వారా యుద్ధకృషికి ఆటంకం కలుగుతుంది. ప్రజలకు దూరమై, ప్రజల సహకారం లేకుండా, ప్రజాయుద్ధాన్ని జయించగలమని ప్రభుత్వం విర్రవీగడం కంటే మించిన భ్రమ వుండబోదు.

ఇలాగే వందివాడ (కృష్ణాజిల్లా) కేసులోను, తదితర కేసులలోను, అమానుషమగు దెబ్బల శిక్షలు విధించబడ్డాయని వార్తలు. ప్రభుత్వం వెంటనే యీ దెబ్బల శిక్షలను, మిత్రరాజ్యాల శ్రేయస్సుకొరకు, నాగరికత రక్షణకొరకు, ప్రజాస్వామిక సూత్రాల రక్షణకొరకు, అనగా ప్రజాస్వామికం కొరకు, స్వాతంత్ర్యంకొరకు జరుపబడుతున్న ఈ యుద్ధాన్ని ఫాసిస్టుదుండగీడుల హింసాపద్ధతులతో జయించలేమనే సంగతిని ప్రభుత్వం గుర్తించాలి. ప్రజానాయకులను అమానుష శిక్షలకు గురిచేసిన ప్రభుత్వం, ప్రజావిశ్వాసాన్ని పూర్తిగా కోల్పోతుంది. కాబట్టి యిట్టి శిక్షలన్నిటిని ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలి. అట్టి శిక్షలకు తావిచ్చిన డిఫెన్సు చట్టభాగాలను రద్దుచేయాలి.

పైకోర్కెలను [illegible] ప్రజలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. పిటీషనులు, ప్రదర్శనాలు, ఊరేగింపులు, సభలద్వారా ప్రజాందోళన గావించి, ప్రభుత్వోద్యోగుల కండ్లు తెరిపించాలి. ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి, ప్రజలు తమ నాయకులపై విధించబడిన అమానుష శిక్షలను రద్దుచేయించుకోవాలి.

స్వాతంత్ర్య ప్రతిజ్ఞ

మన సమస్త భారతదేశపు స్వాతంత్ర్యపోరాటంలో జనవరి 26 వ తేదీ ఒక ప్రధానఘట్టం. యావద్భారతదేశంలోను ఆరోజున "స్వాతంత్ర్య దినోత్సవం" జరుగుతుంది. హిందువులు- ముసల్మానులు, పార్శీలు- క్రైస్తవులు- రైతులు- కార్మికులు- పారిశ్రామికులు- జాతి, మత, వర్గ విచక్షణ లేకుండా, జనవరి 26 వ తేదీకున యావద్భారతదేశ ప్రజలు స్వాతంత్ర్య ప్రతిజ్ఞను తీసుకొంటారు. ఈ ప్రతిజ్ఞ వివిధ జాతీయ- అంతర్జాతీయ పరిస్థితులలో వేర్వేరు రూపాలు పొందుతూ వచ్చింది. కాని, ప్రధానసూత్రమైన స్వాతంత్ర్య దీక్ష మాత్రం మార్పు చెందడంలేదు.

ఈనాడు మనమొక మహాక్లిష్ట దశలో ఈ స్వాతంత్ర్యదినోత్సవం జరుపుతున్నాం. ప్రపంచాధిపత్యంకొరకు పెనగులాడుతున్న ఫాసిజం ఒకవైపు, తమసామ్రాజ్యాన్ని శాశ్వతంగానిలబెట్టుకోవాలని వాంఛిస్తూ, దేశరక్షణ విషయంలో అసమర్థతను వెల్లడించే నిరంకుశాధికారవర్గం మరొకవైపు మనల నెదుర్కొంటున్నాయి. ఈ కొత్త పరిస్థితులకనుగుణ్యమైన ఎత్తుగడలతో మన స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు తీసుకుపోవలసియుంది కాబట్టి, జనవరి 26 వ తేదీని స్వాతంత్ర్యప్రియులందరు ఈ క్రింద ముద్రించబడిన "స్వాతంత్ర్య ప్రతిజ్ఞ" ను గైకొనవలసిందిగా విన్నవించుతున్నాం.

—భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రకమిటీ.

★

ప్రతిజ్ఞ

★

"ఫాసిజం (జపాన్- జర్మనీ- ఇటలీ దేశాల పరిపాలనావిధానం) మానవ జాతివంతటినీ దుర్భర దాస్యత్వంలో ముంచి ప్రజల సామాన్య పౌరపక్షపు హక్కుల్ని సహితం హరించగలదనే యదార్థాన్ని మేము గ్రహిస్తున్నాం. అది మన పవిత్ర భారత దేశాన్ని కూడా ఇనుప సంకెళ్ళలో బంధించడానికి పూనుకొన్నదనే విషయాన్ని మేము గుర్తిస్తున్నాం.

"బ్రిటిషు పరిపాలన పోయి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కోరే మేము, బ్రిటిషు సామ్రాజ్యవాదుల స్థానంలో ఫాసిస్టు పాలకులు ప్రవేశించడాన్ని సహించం.

"మన పవిత్ర భారతదేశం ఫాసిస్టు దుండగీండ్ల చేతులలో పడకుండా కాపాడడానికి, మే మెన్ని త్యాగాలకైనా సిద్ధంగా వున్నామని ప్రతిజ్ఞచేస్తున్నాం.

"మన దేశాన్ని ఫాసిస్టుహంతకుల కప్పగించడానికి వారి ఏజంట్లు- పంచమాంగదళంవారు, గావించే విషప్రచారాన్ని, [illegible] మేము ప్రతిజ్ఞ చేస్తున్నాం.

"విమానాలద్వారా ఈ హంతకులు మన ప్రజల్ని [illegible] ఎప్పుడు గురిచేస్తారో మాకు తెలుసు [illegible] మేము ఎ. ఆర్. పి. జాగ్రత్తలు తీసుకుంటూ [illegible] చేస్తున్నాం.

"అయ్యవసరమైన దేశరక్షణకు ఫ్యాక్టరీలలోను, పొలాలలోను [illegible] కోత్పత్తి అవసరమనే విషయాన్ని మేము గుర్తిస్తున్నాం. [illegible] అధికోత్పత్తి జరుగకుండా అనేక ఆటంకాలు కల్పిస్తున్న [illegible] కాయిల చర్యలకూడా మేమెరుగుదుం. ఈ ఆటంకాలను [illegible] డంలో మేము తీవ్రకృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం.

"దేశరక్షణ కవసరమైన నవ్నాహాలు నేటి సామ్రాజ్యవాదుల [illegible] లలో తగినంత కట్టుదిట్టంగాలేవు. అయినప్పటికీ, [illegible] దేశరక్షణ కార్యాన్ని [illegible] స్వాధీనంగానుండి లాక్కోవడానికి తీవ్ర ప్రయత్నాలు గావించ [illegible] మేము ప్రతిజ్ఞ చేస్తున్నాం.

"జాతీయ ప్రభుత్వం ఒకటే, మన మాతృదేశాన్ని [illegible] రక్షించుకొనగలదను విషయాన్ని మేము గుర్తిస్తున్నాం. [illegible] ముస్లింలీగ్ [illegible] లిక జాతీయ ప్రభుత్వాన్ని [illegible]

"ఫాసిస్టు రక్కసులబారినుండి మన మాతృదేశాన్ని [illegible] బ్రిటిషు సామ్రాజ్యవాదుల నుండి [illegible] త్వాన్ని లాక్కోవాలన్నా, దేశంలో సర్వతోముఖమైన [illegible] ఎంత అవసరమో గ్రహిస్తున్నాం. [illegible] ముస్లింలీగ్ ఐకమత్యము అనే విషయాన్ని [illegible] మేము [illegible]

"పై రెండు సంస్థల మధ్య ఐకమత్య మవసరం [illegible] ఉన్న కాంగ్రెసు నాయకుల విడుదల కావడ మవసరం [illegible] దంకై సర్వప్రయత్నాలు చేస్తామని మేము ప్రతిజ్ఞచేస్తున్నాం.

"కాంగ్రెసులీగ్ ఐకమత్య [illegible] వివిధజాతుల ప్రజలకు స్వయంనిర్ణయ హక్కు [illegible] నమ్ముతున్నాం. ఈ ప్రాతిపదిక కాంగ్రెసు [illegible] మేము తీవ్రకృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం.

"ఫాసిస్టువ్యతిరేక ప్రజాభిప్రాయాన్ని ముస్లింలీగ్ గుర్తించి [illegible] దింపబడియున్న కాంగ్రెస్‌నాయకులతో సంప్రదించుటకు [illegible] గావించుట అత్యవసరమని మేము గ్రహిస్తున్నాం. [illegible] ముస్లింలీగును ఒప్పించడానికి కృషిచేస్తామని మేము ప్రతిజ్ఞచేస్తున్నాం.

"ఆహార సమస్యలన్నీ మన దేశానికి స్వాతంత్ర్యం [illegible] పోగా, నిరంకుశాధికారవర్గం ఎలా [illegible] దేశరక్షణ ఎలా [illegible] మేము తెలుసుకున్నాం. అట్టి [illegible] ప్రతిజ్ఞ చేస్తున్నాం.

"నేటి ఆహారసమస్య సమస్య సామ్రాజ్యవాదుల [illegible] పరిష్కరించలేకున్నారు. [illegible] ప్రమాదం ముంచుకొస్తోంది. ఈ వాతావరణం [illegible] దారుణ కొంప తీస్తుందో. మేము [illegible] ఈ సమస్యను పరిష్కరించడానికి అహారకమిటీలద్వారా అధికారవర్గంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకురావడానికి సంసిద్ధంగా వున్నామని మేము ప్రతిజ్ఞ చేస్తున్నాం.

"భారతదేశాన్ని ఆర్థికంగాను, రాజకీయంగాను, సైనికంగాను, ఆధ్యాత్మికంగాను, దోపిడీ చేస్తూన్న సామ్రాజ్యవాదుల సంకెళ్ళ నుండి విముక్తి పొందడానికి మేము తహతహలాడుతున్నాం. [illegible] ప్రపంచాధిపత్యం కొరకు పెనగులాడుతున్న ఫాసిస్టు [illegible] పాలన కూడా మా కక్కర్లేదు. వారిని [illegible] రష్యా, చైనా, అమెరికా, బ్రిటన్, ప్రజల [illegible] సంగ్రామంలో మేముకూడ పాల్గొని. [illegible] కొనసాగి వారితో చేయి చేయి కలిపి [illegible] చేస్తున్నాం. అప్పుడే, ప్రపంచ సామ్రాజ్యవాద [illegible] గల్గుతాం. అప్పుడే, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యంగల ప్రపంచంలో స్వతంత్ర భారతదేశాన్ని నిర్మించగల్గుతాం."

మహారాజశ్రీలూ!

ఇకచాలు మీ ధర్మకర్తృత్వం!

"[illegible]యొక్క గౌరవం దేశగౌరవంతో సమానం. దాన్ని రక్షించడానికి సర్వస్వం అర్పించాలి."

[illegible] ప్రాయోపవేశం [illegible] ప్రొఫెసర్ భన్సాలీ [illegible] సుమారు 5 నెలల క్రితం [illegible] (మధ్యపరగణాలు) గ్రామంలో స్త్రీలపై [illegible] గావించిన అత్యాచారాలతో దేశమంతా యిట్టుడికి [illegible] పోయింది. ప్రభుత్వం వాటినిగురించి విచారణ జరపాలని ఆందోళన ఆసేతుహిమాచలపర్యంతం [illegible] గాంధీ ఆశ్రమవాసియైన ప్రొఫెసర్ భన్సాలీ [illegible] ఒక విచారణ కమిటీని [illegible] నియమించవలసిందని ఇండియా ప్రభుత్వ సభ్యులైన [illegible] ప్రార్థించాడు. సాధ్యంకాదన్నారు. ఆనే. ఎ. [illegible] అనే ప్రభుత్వ సభ్యుడ్ని నిరసించుకున్నాడు. [illegible] ప్రాయోపవేశం ప్రారంభించాడు. [illegible] ఒకసారి చిమూర్ [illegible] కోరాడు. [illegible] మాత్రం [illegible]

పత్రికల హర్తాళ్

చిమూర్ దురంతాలను గూర్చి [illegible] భన్సాలీయొక్క [illegible] ఏ పత్రికలోను ప్రకటించ [illegible] మధ్యపరగణాల ప్రభుత్వం ఒక ఫర్మా [illegible] జారీచేసింది. ఇతరరాష్ట్ర ప్రభుత్వాలుకూడా [illegible] అనుసరించాయి. అంతకుపూర్వం [illegible] పత్రికాసంపాద [illegible] సంఘానికి మధ్య జరిగిన ఒడంబడిక ఈ [illegible] భగ్నమయింది. దీనిని నిరసిస్తూ, [illegible] తేదీన యావద్భారతదేశంలోను పత్రికల [illegible] జరిగింది. జాతీయ పత్రికలన్నీ ఆరోజున [illegible] ఐక్యతముందు నిరంకు [illegible] పోయింది. చిమూర్ దురం [illegible] గురించి దేశమంతటా [illegible] ఉంది. [illegible] ప్రొఫెసర్ భన్సాలీ ప్రారంభించిన [illegible] వైపున దేశంలో ఉన్న జాతీయ [illegible] ఐక్యత- ఇవన్నీ కలిసి ప్రభు [illegible] భన్సాలీకి, మధ్యపరగణాల [illegible] మధ్య జనవరి 12 వ తారీఖున ఒక [illegible] జరిగింది. దాని ప్రకారం, పత్రికలపై [illegible] మిలిటరీ [illegible] ప్రకటించింది. భన్సాలీ ప్రాయోప [illegible] చిమూర్ దురంతాలనుగురించి [illegible] ఆందోళన చేయకూడదు. కావి, [illegible] విసడానికి అనే. భన్సాలీతో [illegible] చిమూర్ రావాలి. ఈ షరతులకు భన్సాలీ అంగీకరించి, 12 వ తేదీన, 63 రోజుల ఉపవాసానంతరం, [illegible] తీసుకున్నారు.

[illegible] ఒడంబడిక ఐక్యతయొక్క ప్రభావాన్ని రుజువు [illegible]

[illegible] కొలువు, తర్వాత పెళ్లి!

[illegible] సామ్రాజ్యవాదులు తమవంతాలనేమాత్రం [illegible] జనవరి 10 వ తేదీన బ్రిటిష్‌యుద్ధ [illegible] మారిసన్, వలసదేశాల [illegible] లేకసౌకర్యాలెన్నో కోరాడు. [illegible] ప్రారంభమైనది లగాయితు నేటి [illegible] దేశాలలో శాంతిభద్రత విషయంలోను, [illegible] ఆదాయం, విద్య, మొదలయిన విషయాల లోను, సాంఘిక సౌకర్యాల విషయంలోను, అత్యున్నతమైన అభివృద్ధి జరిగిందట! అక్కడక్కడ లోపాలున్నమాట నిజమేనట! కాని, యుద్ధానంతరం వాటిని నిర్మూలించి, వికాసంతో కూడుకొన్న విధానా లవలంబిస్తూ, అంతర్జాతీయ సహకారంతో నడిచి, ఇతరుల్ని నడిపిస్తారట! ఇక ఇండియా విషయంలో అనుమానించ నవసరమే లేదట! యుద్ధానంతరం ఇండియా స్వపరిపాలనను తీసుకోవడమే తరువాయి. తామేమీ అటంక పెట్టరట! భారతదేశ భవిష్యత్తును నిర్ణయించేది ఈ యుద్ధమేనను యదార్థాన్ని ఎవరూ మరువలేరు. చచ్చేదాకా నాకొలువుచేస్తే, చచ్చిన తరువాత నీపెళ్లి చేస్తానన్నట్లున్నాయి. మారిసన్ పలికిన పలుకులు.

అతనికన్న ఘనుడు ....

సామ్రాజ్యవాదుల ఆర్థిక శాస్త్ర నిపుణుడు ప్రొఫెసర్ హిరాన్ జనవరి 12 వ తేదీన లండన్‌లో ఉపన్యసిస్తూ, బ్రిటిషు పరిపాలనను అద్వితీయంగా స్తోత్రం చేశాడు. ఇండియాలో నేడేర్పడిన యింత ఐక్యతకు (అనైక్యతకు!) కారణం బ్రిటిషు పరిపాలనే అనీ, భారతీయులకు కీయబడిన సంస్కరణలన్నీ, క్రిప్సు సూచనలతోసహా ఒక పెద్ద పొరపాటు అనీ, కారణం స్వపరిపాలన ఒక దేశానికి మరొక దేశం ప్రసాదించ వలసినది కాదనీ, అతడన్నాడు. అధికారాన్ని భారతీయులకు హస్తగతం చెయ్యాలని బ్రిటిష్ ప్రభుత్వం ఆందోళన పడుతున్నకొద్దీ, వివిధ పార్టీలు దాన్ని పంచుకొనే విషయంలో తగాదాపడుతున్నాయనీ, కాంగ్రెసు సంస్థ నియంతృత్వం కొరకు తహతహలాడుతోందనీ కూడ యితడునిందించాడు. మారిసన్‌ను మించిన కపట వేషధారి హిరాన్. బూటకత్వంలో "అతనికన్న ఘనుడు ఆచంట మల్లన్న."

"ఇకచాలు, మీ ధర్మకర్తృత్వం!"

బ్రిటిషు మంత్రివర్గంలో వలసదేశాల పరిపాలనకు సభ్యుడైన ఆలివర్ స్టాన్లీ కూడా పై ధోరణిలోనే మాట్లాడాడు. యుద్ధానంతరం బ్రిటిషు సామ్రాజ్యం అస్తమించదనీ, సామ్రాజ్య పరిపాలనలో ఒక కొత్త ప్రకరణం ప్రారంభమౌతుందనీ, అట్లాంటిక్ ఛార్టర్‌లో ఉదహరించబడిన ధర్మ సూత్రాల కనుగుణ్యంగా వలసదేశాలు పరిపాలించబడతాయనీ, స్టాన్లీ పలికాడు. ప్రతి వలస రాజ్యంలోను తాము ధర్మకర్తలుగా వ్యవహరించవలసి యుంటుందనీ, అలా వ్యవహరించకుండా తొలగిపోతే మరొకడు ప్రవేశించి రాక్షస పద్ధతులతో పరిపాలిస్తాడనీ, కూడ అతడన్నాడు. కాని బ్రిటిషు సామ్రాజ్యవాదు లెలాంటి ధర్మకర్తలో భారతీయులకుతెలుసు. "ఇకచాలు, మీ ధర్మకర్తృత్వం" అని అనేక సంవత్సరాలుగా మనం ఘోషిస్తున్నాం.

ధరల కంట్రోలు, ప్రభుత్వ విధానం

సామ్రాజ్యవాదులు ఆహార పదార్థాల సమస్యను పరిష్కరించడంలో అనుసరించిన అవకతవక విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నది మన దేశీయులు మాత్రమే కాదు. "లండన్ టైమ్సు" పత్రిక యిలా వ్రాసింది: "బర్మా పోవడంవల్లను, మిలిటరీ అవసరాలు ఎక్కువ కావడంవల్లను, దిగుమతులు తగ్గిపోవడంవల్లను దేశంలో విపరీత పరిస్థితులు ఏర్పడ్డాయని ఇటీవల మా ఢిల్లీ విలేఖరి తెలియజేశాడు. కాని, ఈ కారణాలు నమ్మదగినవికావు....ప్రభుత్వం అవలంబించినమార్గాలు ఏమాత్రం సరిపోవు. నిల్వవ్యాపారస్థుల్ని, వాయిదా బేరగాళ్లను, అదుపాజ్ఞలలో ఉంచడానికి మరికొన్ని చట్ట అవసరం. లేకపోతే, శత్రువు కనుకూలమైన పరిస్థితులేర్పడతాయి. కంట్రోలు విషయంలో ఇప్పుడున్న అధికారాలను ఇంతకంటె తీవ్ర గా అమలు జరుపవలసియుంది."

కంచెయే చేనుమేస్తే?

కాని ఏతాస్థితిప్రభుత్వమూ ఈవిధానమవలంబించడం లేదు సరిగదా, లాభసాటి వ్యాపారంలో తామే మొనగాళ్లమనిపించు కొంటున్నారు. కలకత్తాలో క్రిందటి సంవత్సరం, మణుగు రు. 8 లకు మించని రేటున బెంగాల్ ప్రభుత్వం కొంత బియ్యపు స్టాకును కొంది. ఆ సరకునే యీ సంవత్సరం ప్రభుత్వ డిపోలలో మణుగు రు. 10-4-0, రు. 11-4-8, రు. 13-4-0 రేట్ల చొప్పున విక్రయిస్తోంది. అనగా, 300 కి 70 మొదలు 100 వరకు లాభం సంపాదిస్తోందన్నమాట. దోపిడీ వ్యాపారాన్ని అరికట్టవలసిన ప్రభుత్వమే యీ విధంగా దోపిడీ చేస్తోంది! చేనుచుట్టూ వేసిన కంచెయే చేనుమేస్తోంది! ఇక గోధుమల విషయం పంజాబు రాష్ట్రం ఏటేట 125 లక్షల టన్నులు ఇతర రాష్ట్రాలకు సప్లయి చేస్తుంది. కాని, 1942 లో దాదాపు 73,000 టన్నులు మాత్రమే సప్లయి చేసింది. అనగా, అక్కడి లాభసాటి వ్యాపారస్థుల్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తూన్నదన్నమాట. ఇంతేకాదు. గోధుమలపైనున్న కంట్రోలు తొలగించుదామని ఆలోచిస్తున్నారట! ఇలా చేస్తే మార్కెట్లకు ఎక్కువ గోధుమలు వస్తాయట! ప్రజల తిండిని హరించే యీ పద్ధతి, కాకుల్ని గెంటి గద్దలకు వేసే విధానం తప్ప మరొకటి కాదు.

చిల్లరఅంతా ఏమౌతోంది?

బజార్లలో ఎక్కడచూచినా చిల్లర కరువే! రాగి కానులు ఆస్ట్రేలియాకు ఎగుమతి చేయబడుచున్నవనే వదంతి ఆధారరహితమని ప్రభుత్వాధికారులంటున్నారు. రాగికానులేకాదు, చిల్లరఅంతా ఎక్కడికి మాయమౌతోందో తెలసుకోవడానికి ప్రజలకు హక్కు ఉంది. అపేకపట్టణాల్లో రక్షకులవద్ద చిల్లర స్వాధీనం చేసుకొంటున్నారు. ఇదంతా ఏమవుతున్నట్లు? దీనిస్థానే చిల్లర సప్లయికి ప్రభుత్వం ఏమి చేస్తూంది? ఈవిషయంపై తక్షణమే ప్రభుత్వమొక ప్రకటన గావించడ మవసరం.

కామ్రేడ్
కంభంపాటి సత్యనారాయణ

ఉరిశిక్షలు, జాగ్రత్త!

కొత్త ఆర్డినెన్సులతోను, కొత్త శిక్షలతోను కొత్త సంవత్సరం ప్రారంభమయింది. శత్రువుయొక్క ఏజంట్లు, శత్రువుకు సహాయంచేసే ఉద్దేశంతో నేరాలుచేసినవారు, స్పెషల్ కోర్టులలో విచారించబడాలనీ, అట్టివారికి ఉరిశిక్షవరకు విధించవచ్చుననీ, ఇండియా ప్రభుత్వమొక ఆర్డినెన్సు జారీచేసింది. ప్రేలుడు పదార్థాలచట్టం (1908) క్రింద యిపుడున్న శిక్షను ఉరిశిక్షవరకు పెంచుతూ మరొక ఆర్డినెన్సు ప్రకటించబడింది. లక్ష్మీపురం జిల్లా (అస్సాం)లో టెలిఫోన్ తీగలు, టెలిగ్రాఫ్ తీగలు, త్రెంచడానికి ప్రయత్నంచేస్తే, అట్టివారిని తుపాకితో కాల్చి చంపడానికి అధికారమిస్తూ అక్కడ అధికారి ప్రజలకు వార్నింగ్ ఇచ్చాడు. ఈ శాసనాలు స్థానికాధికారులచే దుర్వినియోగిచబడడం ఎంతో కష్టంకాదు. ప్రజలపై యిట్టి కఠిన చట్టాలు అమలు పరచబడితే, పూర్వం కంటె జపాన్ ఏజంట్ల సంఖ్య తగ్గడానికి బదులు, ఎక్కువౌతుంది.

మళ్లీ కలకత్తాపై బాంబులు

సామ్రాజ్యవాదుల యిట్టి దారుణ నిర్బంధ విధానం జపాన్‌కు నుదింత బలం చేకూరుస్తోంది. మొన్న 15 వ తేదీని కలకత్తాఏరియా, 17 న చిట్టగాంగ్, మళ్ళీ జపాన్ బాంబులకు గురిఅయాయి. రెండుబాంబులుమాత్రం ఒక కూలీపేటలో (కలకత్తా) పడ్డాయట. నష్టం కొద్దిగా సంభవించినదట. మద్రాసుగవర్నరు మదురలో [illegible] జపాన్ ఇండియాపై దాడిచేసే అవకాశం [illegible] యెక్కువలేదనీ, అప్పుడప్పుడు దాడిచేస్తూ [illegible] వచ్చుననీ, నెంబిడ్డాడు. అయితే, దాడి [illegible] నుండి సివిలియన్ ప్రజల్ని రక్షించడానికి [illegible] మేమి సన్నాహాలు చేసింది? కలకత్తా [illegible] విషయే, నమ్మకక్యం కావడంలేదు. ఏ [illegible] వార్డెన్లకు యివ్వ అలవెన్సు ఈయనందున, [illegible] రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నారట. [illegible] కమ్యూనిస్టులు వార్డెన్లుగా పనిచేస్తామని [illegible] వస్తే, వారికి అనుమతి నిరాకరించబడింది. [illegible] పెట్టా పెట్టదు, అడుక్కు తినానివ్వదు! దీన్ని [illegible] మొక గుణపాఠం నేర్చుకోవలసియుంది. దేశర[illegible] ఇప్పటిలాగానే విడిస్తే, మనం ధ్వంసం కావల[illegible] మన మాతృదేశాన్ని రక్షించుకొనే [illegible] అన్ని రాజకీయపార్టీలు చేతులుకలిపి, దేశరక్షణ [illegible] లను సామ్రాజ్యవాదులనుండి లాక్కోవాలి.

బాంబు వాదులకు హెచ్చరిక

కాని, మన దేశంలో కొంతమంది ప్రభుత్వ కార్యాలయాలమీద, శాంతంగా జీవించే ప్రజలపైన, బాంబులు ప్రయోగిస్తున్నారు ఇటి చర్యలు జపాన్ ఏజంట్లు చేయవలసినవిగావి. దేశభక్తులు చేయవలసినవికావు. బొంబాయిలో పోలీసులు ఇటీవల ఒక రహస్యస్థలాన్ని పరిశోధించి, అనేక బాంబులు, ప్రేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. దజనుమందికిపైగా అరెస్టు చేయబడ్డారు బాంబు ప్రయోగాలవల్ల కటు సామ్రాజ్యవాదులకు పరిత బలం చేకూర్చినవారమవుతాం. అటు జపాన్ ఏజంట్లపని మనమే చేసిపెట్టినవారమవుతాం. అరాజకచర్యల్ని, బాంబు ప్రయోగాలను, విడిచిపెట్టి, దేశరక్షణ కవసరమైన కార్యాలలో పాల్గొన్ననాడే సామ్రాజ్యవాదుల నిర్బంధవిధానాన్ని జయప్రదంగా ఎదుర్కొనగల్గుతాం. నరసారావుపేటలో ప్రజలకు ఎ. ఆర్. పి. జాగ్రత్తల్ని గురించి బోధించే వారిని పోలీసులు అరెస్టు చేశారంటే, నిరంకుశాధికారుల చేతుల్లో దేశం ఎలా ధ్వంసమౌతుందో స్పష్టమవుతుంది. ఈ విధానంవల్ల కూడా జపాను చేతుల్లో దేశం పడిపోవడానికి అనుకూల వాతావరణం కల్గుతుంది. ఇట్టి పంచమాంగదళ చర్యల్ని ఎదుర్కోవడానికి మార్గం బాంబు వాదం కాదు. దేశరక్షణను బలపరచే కార్యక్రమంపై ఐక్యతను సాధించడ మొక్కటే యిందుకు మార్గం.

(మొదటి పేజీ తరువాయి) ముఖ్యంగా మన దేశంమాట చూద్దాం. సామ్రాజ్య ప్రభుత్వం నిర్బంధపు విధానం అవలంబించి, ప్రజాశక్తులమీద దెబ్బ తీసింది. ఆ దెబ్బతే అరాటపడుతూ, తెప్పరిల్లుకొడానికి కృషిచేస్తున్న రోజులివి. బయట జపాన్‌ఫాసిస్టు ప్రమాదం తలవాకిట కాచుకొని వుండగా, ఇంట కరువు, కాటకాలు, అధికారుల అసమర్థత, ఈ ఆరాటాన్ని మూరింతలు చేస్తున్నాయి. ప్రజలు దారి తప్పితే ప్రమాదం, సరియైన దారిపట్టితే ప్రయోజనం వుండగల యిలాంటి పరిస్థితుల్లోనే లెనిన్ పద్ధతులు ఎంతైనా అవసరం. ఈనాడు మన దేశంలో జాతీయనాయకులు జైళ్ళలో వున్నారు. ఇతర పార్టీల నాయకులు పరిస్థితులను సరిదిద్దగల సామర్థ్యంలేనివారయ్యారు. మాటలతోనే కోటలు కడుతున్నారు. ఇక ప్రజాశక్తి ఒక్కటే. ఉగ్రత్యంతరం ఆశక్తిపై విశ్వాసమే మనల్ని ఒడ్డుచేర్చగలదు. మన జాతిని ఈనాడింత నిస్తబ్ధతకు తెచ్చిన అనైక్యత, దేశాన్ని నాడింత కలవరపెడుతున్న అధికార అసమర్థత - ఇవన్నీ ప్రజలు తమ శక్తిని గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ముందుకువస్తేనే తొలగిపోగలవు. అంతవరకు మనకు ముక్తిలేదు.

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో లెనిన్ దినోత్సవం జరుపగల అవకాశం మనకు లభించింది ఏ నాయకునైనా గౌరవించాలంటే, అతని అడుగు జాడలను అనుసరించడంకన్న మించిన మార్గం మరొకటి లేదు.

అన్నివిధాల రాష్యా ప్రజా సామాన్యంలో పెంపొందజేసిన రాజకీయ విప్లవ చైతన్యమే, లెనిన్ సోవియట్ యూనియన్‌కి ప్రసాదించిన ప్రాణవాయువులు.

మునుపటి రష్యా రాజ్యంలోని వివిధ జాతులమధ్య నెలకొల్పిన పరస్పర భ్రాతృభావమే, లెనిన్ సోవియట్ యూనియనుకు వేసిన పునాది.

వీటినే మన దేశంలో కూడ సాధించడానికి ప్రతిజ్ఞ తీసుకుందాం.

లెనిన్ చిరస్థాయి యగుగాక!

Best copy available.

క్షామదేవత నెదుర్కొనడం ఎలాగు?

[illegible] ప్రజాశక్తి [illegible]

బొంబాయి

[illegible]

వివిధపార్టీల కలయిక

[illegible]

కార్యరంగంలోకి తీసికొనివస్తే, మన సోదర దేశభక్తులను తమ కర్తవ్యాన్ని గుర్తించునట్లు చేయగల్గుతాం.

జనవరి 1వ తేదీని

లారీపైన శబ్దవిస్తరణ యంత్రంతో (లౌడ్‌స్పీకర్) నగరమంతా 40 రెడ్‌వాలంటీర్లు ప్రచారం సాగించారు. "కరువును తొలగించాలి" "అన్నం కావాలి" "ప్రజలందరికి హిందువులకు, ముస్లింలకు, క్రిష్టియన్‌లకు, కార్మికులకు, ప్రజలందరకు అన్నం కావాలి" "ఐక్యమవుదాం! సంపాదించుదాం!" అనే నినాదాలు మిన్నుముట్టాయి. ప్రతివీధిమూల సభ జరుపబడింది. ఈ విధంగా 36 సభలలో 45 వేల ప్రజలు మన నినాదాలను ఆతురతతో విన్నారు.

బహిరంగసభ

సాయంకాలం కాంగ్రెస్ మైదానంలో బహిరంగసభ జరిగింది. సభకు 30 వేల మంది ప్రజలు హాజరయారు. పార్టీపై విశేషం తొలిగాత బుదే మొదటి బ్రహ్మాండమైనసభ. షోలాపూర్ వారిలో హెచ్చుమంది కార్మికులు. కాని హిందువులు, ముస్లిములు, గోవా ప్రజలు, స్త్రీ పురుషులు, పిల్లలు వృద్ధులు అన్ని రకాల ప్రజలు సభలో వున్నారు. చిన్నవర్తకులు, ఉద్యోగులు కూడా వచ్చారు.

కార్మిక కవి, గోవాంకరు రచించిన మరాఠీ పాటతో సభ ప్రారంభమయింది. కామ్రేడ్ షహీద్ అధ్యక్షత వహించాడు. ప్రజలందరూ కలసి ఆహారాన్ని సంపాదించాలని, పార్టీ పాలసీని వివరించాడు. తరువాత యన్. యమ్. జోషి, మితవాద కార్మిక నాయకుడు, ఉపన్యసించారు. ఆహారపదార్థాల కరువు ప్రభుత్వం యొక్క అసమర్థతను తెలియజేస్తోందన్నారు. తిండి దొంగలను అరికట్టనిరాకరించిన ప్రభుత్వం యీ క్లిష్ట పరిస్థితి తెచ్చిపెట్టిందని చెప్పారు. జాతీయప్రభుత్వం వస్తే యీ కరువును తొలగించడం సులభసాధ్యమని స్పష్టపరచారు. ప్రజాభీష్టాన్ని నెరవేర్చడానికి పూనుకొన్న కమ్యూనిస్టుపార్టీని అభినందించారు.

ధాన్యపువర్తకుల తరఫున శ్రీ ఖుజపూరియా ఉపన్యసించారు. "వర్తకులు చేయగలిగిందంతా చేస్తాం. కాని ప్రభుత్వం విచారించుకోవడంలేదు. మీరు మాత్రం ప్రజలను సమీకరించగలరు. అందుచే మేము చేయలేనిపని మీరు చేయగలుగుతారు. కాంగ్రెసు బయటవుంటే ఏమిచేసేదో అదే నేడుమీరు చేస్తున్నారు" అని అతడు చెప్పాడు. ప్రభుత్వ పాలసీయే నేటి కరువుకు కారణమన్నాడు. సప్లయిలు అందచేయకపోవుటవలన, కొందరు కూడబెడుతున్నారన్నాడు. ఈ సమస్యను కమ్యూనిస్టుపార్టీ చేబట్టిందిగాన, దోపిడీలు ఆత్మహత్యాకరమనీ, ఐక్యతయే అన్నం సంపాదించేమార్గమనీ, అది బోధించుతుంది కాబట్టి తప్పక జయించితీరుతుందన్నాడు. అతని ఉపన్యాసం దేశభక్తిగల వర్తకుని దృక్పథం తెలియజేసింది.

తరువాత కమ్యూనిస్టునాయకుడు రణదేవ్ తీర్మానాన్ని ఉపపాదించారు. ప్రజలందరిని ఉత్తేజపరచే ఉపన్యాసమిచ్చారు. ఐక్యతలేకపోతే ప్రజలు ఆహారం కోసం గంటలకొలది నిలబడవలసివస్తోంది. కార్మికులు పనిమానవలసివస్తోంది ఇది సహించరాని పరిస్థితి కార్మికులు దేశరక్షణకొరకు పనిచేయడానికి ఆహారం కావాలి. ఆహారం సంపాదించడానికి ఏకమౌదాం. బొంబాయిలోని 15 లక్షల ప్రజలం ఏకమైతే, ఏశక్తి మనను అడ్డలేదు, ఎవరూ పస్తుండవలసిన అవసరం వుండదు. లేవండి! ఆహార కమిటీలను ఏర్పరచండి. వాలంటీరులుగా చేరండి. ఆహారసమస్యను ఒక్క వారంరోజుల్లో పరిష్కరించగలుగుతాము! అని అతడు ఉపన్యసించాడు. ప్రతి రెండు నిమిషాలకు ప్రజలు జయధ్వానాలు చేసారు. కామ్రేడ్ సజ్జాద్ జహీర్ తీర్మానాన్ని బలపరచాడు. కామ్రేడ్ మిరాజ్‌కర్ మరాఠీలో ఉద్రేకమైన ఉపన్యాసంతో సభముగించాడు. అందరూ నిలబడి ఆ జాతీయ గీతం పాడారు.

జనవరి 1వ తేదీన జరిగిన బ్రహ్మాండమైన ఈ ప్రజా ప్రదర్శనం బొంబాయి రాజకీయజీవితంలో ఒక నూతనఘట్టం. ప్రభుత్వ ధాన్యపు దుకాణాలలో ధాన్యం ఎక్కువ కావడం ప్రారంభించాయి. ఉద్యోగుల బెదరింపులు సన్నగిల్లాయి. ఎర్రజెండాలు ధరించిన వాలంటీర్లు ప్రజలను నడ్డుతూంటే, పోలీసుల లాఠీ పైకి లేవడానికి జంకుతూంది. 30 వేల కార్మికుల సభను గురించిన వార్త ఇతరులకు అనేకమందికి ధైర్యాన్ని కొల్పింది. ఒక మార్వాడీ గుమాస్తా తిండి లేక పల్లెటూరుకు పంపిన తన కుమార్తెను మరల స్కూలులో చేర్పడానికి [illegible].

ఈ విషయంగురించి పంచమాంగవరానికి, జపాన్ ఏజంట్లకు, కన్నెర్రఅయింది. కమ్యూనిస్టు నాయకులను ఖూనీ చేయడానికి రౌడీల సహాయం అడిగారు. కాని వారు నిరాకరించారు. [illegible] రాత్రి పార్టీ ప్రెస్సుపై ఒక బాంబువిసర బడింది.

ఈ అనుభవంద్వారా బొంబాయి కాంగ్రేస్‌కు మన పాలసీలో పూర్తియైన ఆత్మవిశ్వాస మేర్పడింది. దేశభక్తుల దయా మన విధానాన్ని అంగీకరించుతారనీ. పంచమాంగదళ మొక్కటే వ్యతిరేకమనీ స్పష్టమయింది. 15 లక్షల ప్రజలను ఐక్యపరచడం సులభమైన పని కాదు. ప్రస్తుత సంక్షోభాన్ని దాటాలంటే, మనం మన జాతి గౌరవాన్ని [illegible] ప్రజల ఆకలి తీర్చాలంటే యిదొకటే మార్గం. మనం తప్పక ఆకలితీర్చగలుగుతాము.

ప్రజలకు ఆహారం సంపాదించితే, పంచమాంగదళాన్ని హతమార్చినట్లే!

ఐక్యత ద్వారా తప్ప ప్రజలకు అన్నం దొరకదని అనుభవంద్వారా మన దేశభక్తులు తెలిసికొంటే, జాతిమైక్యత లేకుండా జాతీయ ప్రభుత్వం సాధ్యం కాదని గుర్తించుతారు.

ప్రజలకు ఆహారం సంపాదించడం ద్వారా ప్రజాస్వాతంత్ర్యాన్ని సాధించగలరు: ప్రజాశక్తిని సమీకరించడంద్వారా ప్రజా ఐక్యతను నిర్మించగలం.

మలబార్

చిరక్కల్ తాలూకాలో కమ్యూనిస్టులు, ముస్లింలీగ్, కాంగ్రెసువాదులు కలసి ధరలకంట్రోలు కమిటీలను ఏర్పరచుతున్నారు. కమ్యూనిస్టులు చొరవతో వాలంటీరు దళాలను ఏర్పరచారు. వీరు ప్రతి యింటికి వెళ్ళి ప్రతికుటుంబానికి కావలసిన అవసరాలను తెలుసుకొంటున్నారు. కన్ననూరులో 8373 ఇండ్లు ఒక వారంలో చూచారు. 789 ఇండ్ల లెక్కలు తీసుకున్నారు. తాలిపరంబ ఫిర్కాలో 1046 కుటుంబాల లెక్కలు తీసికొన్నారు.

వీటి ఆధారంపై గ్రామస్థరల కంట్రోలు కమిటీలు ఏర్పరచ బడుతున్నాయి. ఒక కమిటీ వర్తకునిచే 7 వేలశేర్ల బియ్యం రూపాయకు 5 శేర్ల చొప్పున అమ్మించగలిగింది. డిసెంబరు 13వ తేదీన కన్ననూరులో 2750 ప్రజలు ఊరేగింపుజరిపి, తహశీల్దారుకు డెప్యుటేషన్ వెళ్ళారు.

కాసర్‌గోడ్ తాలూకాలో వాలంటీరు దళాలు తిండి దొంగలను పట్టిచగలిగాయి. టీ దుకాణదారు కొట్టు సోదాచేస్తే, కట్టెల ప్రోగుక్రింద 4 బస్తాల పంచదార దొరికింది. ఇంకో దుకాణంలో 16 బస్తాలు దొరికాయి.

పయ్యోళిగ్రామంలో ఒక వర్తకుడు అధిక ధరలకు కిరసనాయిలు అమ్మితే, కామ్రేడ్స్ కొన్నవారి నుంచి సాక్ష్యాలు తీసికొన్నారు. [illegible] ఆ వర్తకుడు [illegible] పడి మీటింగుకు వచ్చి, కంట్రోలుధరలకు ఒక్కొకరికి [illegible] కిరసనాయిలు అమ్ముతానని వాగ్దానం చేసాడు. అలెప్పిలో కార్మికులు, యజమానులు అంతా కలసి, ఒత్తిడిచేసి ప్రభుత్వాన్నుంచి 50 బస్తా లోకసారి, 75 బస్తా లోకసారి రాబట్టగలిగారు. [illegible] గ్రామంలో మునసబు తనకు అనుకూలురకు మాత్రమే కిరోసిన్ అమ్మించుతున్నాడు. కామ్రేడ్ మహమ్మద్ అందరికీ అమ్మాలని డిమాండు చేస్తే, ముస్లిం మతకలహాలు పెట్టడానికి ప్రయత్నించాడు. కాని ప్రజలు "మా మతాన్ని మేం రక్షించుకోగలం. [illegible] ముందు కిరోసిన్ అందరికీ యివ్వ"మన్నారు.

బెంగాల్

[illegible] ప్రజారక్షణదళాలు డిసెంబరు 12వ తేదీ రాత్రి బియ్యపుబస్తాలతో వెళుతున్న ఒక బోటును [illegible] అచటి ప్రజలు [illegible] బియ్యం లేక [illegible] తిండిదొంగలు బియ్యం మాయం చేస్తున్నారు. మణుగు 13 8 4-0 చొప్పున [illegible] యిందుకు కారణం. ప్రజారక్షణదళం [illegible] అవుతున్నపచనను ఆపుజేసింది.

మిట్టమధ్యాహ్నం బజారుకు ప్రజలు గుంపులుగా చేరుతున్నారు. వారి ముఖాలలో ఆవహనం, తీవ్రత [illegible]. కరువు [illegible] అనేమాట ప్రతివారి నోటినెంట వెలువడుతోంది. కమ్యూనిస్టులు అచటికి వచ్చి, దోపిడి ఆకలి తీర్చుకోడానికి మార్గం కాదని బోధించారు. ప్రోగయిన ప్రజలందరిని (వేయిమందిని) ఊరేగింపుగా [illegible] పైవారు [illegible]. ఈవిధంగా ఒకరు మరొకరిపై నింద తోసివేయ జూచారు. ప్రజలు "నేరస్థులెవరో [illegible] ఇపుడు మాకు అన్నం కావాలన్నారు. కలెక్టరు ఊరేగింపుతో పాటు [illegible] వచ్చారు. కామ్రేడ్సు బియ్యం దాచిన కొట్లను చూపించారు. 2 వేల మణుగుల బియ్యం దొరికింది. ప్రజలకు కంట్రోలు ధరకు పంచబడింది. కమ్యూనిస్టులు నిలబడి ప్రజల కండరకు అందేలా చేశారు.

డిసెంబరు 16వ తేదీ బహిరంగసభలో హిందూమహాసభ ప్రెసిడెంటు శరత్‌చంద్రగుప్త, ముస్లింలీగ్ [illegible] మొజఫర్‌హక్ పాల్గొన్నారు. ఒక కాంగ్రెసువాది "కమ్యూనిస్టులకు కాంగ్రెసుతో భేదాభిప్రాయాలు వున్నప్పు కాని వారు ఎల్లప్పుడు ప్రజా హక్కులను రక్షించడానికి అగ్రగాములుగా నిలబడుతారు" అని ప్రకటించాడు. కాంగ్రెసు-లీగ్ ఐక్యత అసాధ్యం అనే అనుమానయ్యలకు ఆచరణలో ప్రజాహక్కులకై ఒకే రంగంలో వివిధ పార్టీల సమీకరణమే తగిన జవాబు. సభలో అందరచే అంగీకరించబడునట్లు ప్రభుత్వం [illegible] సంస్థలు, బియ్యపు దుకాణాలు తెరవాలనికోరుతూ తీర్మానం చేయబడింది.

అధికారుల తెలివితక్కువ అడ్డంకులు

ప్రజా రక్షణ దళాలు పట్టుకొన్న బియ్యాన్ని కంట్రోలు ధరలకు వెంటనే అమ్మడానికి అధికారులు అంగీకరించలేదు. కేసు తేలేదాకా ఠానాలో నిలువుండాలట. ఇదెక్కడి 'లా' యో దేవుడెరుగు! ప్రజలకొరకు శాసనాలా? శాసనాలకొరకు ప్రజలా? [illegible] మాడుతున్న ప్రజలు దొంగతనంగా దాచిన బియ్యాన్ని పట్టుకొంటే, అధికారులు ప్రజలకు పంచడానికి అడ్డుగా శాసనాన్ని తీసికువస్తున్నారు. ఇంత [illegible] ఉందా?

[illegible] 200 మణుగుల బియ్యం సప్లయి అయింది. ప్రజారక్షణ దళాలు వాటిని ప్రజలకు సక్రమంగా అందచేసాయి. మ్యునిసిపాలిటీ, తదితర సంస్థలు బియ్యం దుకాణాలు పెట్టడానికి అంగీకరించాయి.

ఆహారసమస్య

అటు ప్రమాదం — ఇటు పదవకాశం

[illegible] ఆహారపదార్థాల [illegible] ఎదుర్కొంటు [illegible] ఏ వర్గానికి [illegible] ఏదృష్టితో [illegible]. కాని, [illegible] ఆలోచిస్తే, [illegible] సమస్యకు [illegible] ఆహారపదార్థాల కరువు [illegible] గాపించింది. [illegible] జాతీయరక్షణయుత్తే [illegible] ముఖ్యపాత్రవహించగలిగియున్నది. ఈ సమస్యలను పరిష్కరించడమే జాతీయరక్షణను [illegible] కొనసాగించడం. ఈ విషయాన్ని [illegible] ఆహారపదార్థాల సమస్యయొక్క ప్రాధాన్యత [illegible].

[illegible] దేశంలో ప్రతి ఒక్కరినీ, కూలీ గాని, [illegible] ధనవంతుడుగాని, హిందువుగానీ, ముస్లిం [illegible] అందరనూ [illegible] ఆహారసమస్య. ఈ సమస్యపై నేడు [illegible] ప్రతి ఒక్కరినీ సమీకరించగల్గుతాము. ఈ [illegible] జాతియైక్యతను నిర్మించగల్గుతాము. [illegible] పరిష్కరించలేకపోతామా, కల్గే ఫలితాన్ని ఆలోచించండి. ప్రజల శరీరబలం [illegible]: [illegible] లూటీలు, అరాచకచర్యలు వ్యాపిస్తాయి. జపాను దాడికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది. పూర్వం కరువు [illegible] లక్షలు చనిపోయేవారు. ఈ నాడు ఆహారసమస్య పరిష్కరించకపోతే — జపాను దాడి, [illegible] మనకు ప్రాప్తమౌతాయి. ఈ విషయమును గుర్తించుకొని ప్రజాసేవకులందరూ ఈ సమస్యను పరిష్కరించడానికి వెంటనే పూనుకోవాలి.

కారకు లెవరు?

ప్రజలు ఈ సమస్యను గూర్చి ఆలోచించేటప్పుడు [illegible] గుర్తించుకోవాలి. ఈ క్లిష్ట పరిస్థితుకు కారకులెవరు? అని ప్రశ్నిస్తే ప్రభుత్వమేనని [illegible] చెప్పవచ్చును. ధరలను కంట్రోలు చేయలేకపోవటంవల్లా, దొంగవ్యాపారాన్ని ప్రోత్సహించటంవల్లా (సౌత్ ఇండియా రైల్వేవారు దొంగ [illegible] కంట్రోలు ధరలకన్న ఎక్కువ ధర [illegible] కొన్నట్లువార్త), మిలిటరీకై ఎక్కువ [illegible] కావలసినట్లుగా కొని [illegible] సంవత్సరాల [illegible] మొదలయిన చర్యలవల్ల [illegible] మరొకరికి వ్యక్తి విరోధాలను రెచ్చు [illegible]. ప్రతి ప్రభుత్వ [illegible] గుర్తించ [illegible] చిల్లరదుకాణదారుడో, [illegible] జమీందారుడో [illegible] పట్టు [illegible]. ఇందువల్ల దేశంలో అంతఃకలహాలు [illegible] ఐక్యత అసాధ్యమౌతుంది.

రాలీలు అవసరం

[illegible] పట్టణంలోనూ, ప్రతి [illegible] ప్రజల [illegible] (రాలీలను) జరపాలి. ఇందుకై ముందుగా [illegible] ఎక్కువ జరగ [illegible] సమస్య [illegible] ప్రజలేమి [illegible] సభ సర్వజనీన [illegible].

చూడండి. ఇందుకై పట్టణంలో ఉన్న ప్రతిసంస్థను కాంగ్రెసు, ముస్లింలీగ్, హిందూమహాసభ, వర్తక సంఘం, కార్మిక సంఘం, యువజన సంఘం, స్త్రీల సంఘం, సాహిత్య సంఘం, విద్యార్థి సంఘం, ఉపాధ్యాయుల సంఘం, మునిసిపాలిటీ, బాంకులు, కో. ఆపరేటివ్ స్టోర్సు, బార్ అసోసియేషన్, మెడికల్ అసోసియేషన్, మొదలగు వాటిని కలుసుకొని వాటి సహకారాన్ని సంపాదించండి. దేశభక్తిగల్గిన ప్రతివారూ, [illegible] ప్రతివారూ తప్పక ర్యాలీలకు సహాయం చేయగలరు. బొంబాయిలో కమ్యూనిస్టు పార్టీ ట్రేడ్ యూనియన్లు, ధాన్యపువర్తకుల సంఘం, ఆంధ్ర యువక సంఘం, మొదలగునవన్నీ ఏకమై సభలను, [illegible] ఆందోళన సాగించారు. కుర్లాలో కమ్యూనిస్టుపార్టీ మేనిఫెస్టోను అంగీకరిస్తూ, కుర్లా మునిసిపాలిటీ, మరి 100 మంది డాక్టర్లు, ప్లీడర్లు, ముస్లింలీగ్ సభ్యులు మొదలగువారు సంతకాలు చేశారు. ఈ విధంగా అన్ని సంస్థల సహకారాన్ని పొందుట సులభం.

కార్యక్రమం

రాలీలో వివిధపక్ష ప్రతినిధులు ఈ సమస్యపై మాట్లాడునట్లు చూడండి. ఈక్లిష్టపరిస్థితులకు కారకులు ప్రభుత్వమేనని ఏ విధంగానో కూడా ఘంటాపథంగా తెల్పండి ధాన్యపువర్తకుల దేశభక్తిని, దయాస్వభావాన్ని ప్రేరేపించండి. అనాలోచితంగా వారు సాగించే దొంగవ్యాపారం, సరుకుల నిల్వ ఎప్పటికి దారితీస్తుందో తెల్పి, వారి స్వీయ క్షేమానికై కూడా ఆ పద్ధతుల విడనాడమని హెచ్చరించండి. చిల్లర వర్తకులకు అప్పులు ఇవ్వబడలేదు, వారు ప్రభుత్వపన్నాగంలో కేవలం కీలుబొమ్మలవలె ఆడింపబడుతున్నారనీ. కొద్ది వర్తకంలోనే అధికలాభాలను గుంజుకొన జూచుట దోపిడీలు, దొంగతనాలకు దారి తీయించుటయేనని తెల్పండి. న్యాయమైన లాభాలను (100 కి 6 లేక 8 రూపాయలు) తీసుకోవచ్చుననీ, ఎక్కువ స్టాకులకై ప్రజలతోకూడా కలసి ఆందోళనజేయమనీ హెచ్చరించండి. ప్రజలకు సన్నిహితంగా ఉండేది అతడేనని, వారి కష్టసుఖాల ఫలితాలను అతడే పొందుతాడనీ తెలియజేయండి.

ఈ విధంగా వివిధపక్షాలను ఒక వేదిక మీదకు తెచ్చిన పిమ్మట, ఆయా పక్షాల ప్రతినిధులతో గూడి ఆహార సంఘాలను ఏర్పర్చండి. ప్రతి పట్టణంలోను, పట్టణంలోని పేటలలోనూ, గ్రామాలలోనూ ఈ సంఘాలను ఏర్పరచాలి. వీటి పని యేమిటి? తమ ప్రాంతాలలో కావలసిన ఆహారపదార్థాల మొత్తం తెలుసుకొనుట; ఇండ్లవరుసనుబట్టి జనాభా సంఖ్యలను తయారుచేసి, వారి వారికి కావలసిన ఆహారపదార్థాల అంచనాను తయారు చేయుట: ఆ లెక్కలపై ఆధారపడి, తమ ప్రాంతానికి కావలసినమొత్తంకొరకు ప్రభుత్వాధికారుల వద్దకు [illegible] వెళ్లుట: తమ ప్రాంతాలలో ఉన్న దుకాణాలు, చౌకధరల డిపోలు, ప్రభుత్వ డిపోల అమ్మకాల అజమాయిషీ చూచుట: వాలంటీరు దళాలను నిర్మించి, పనిచేయించుట ఈ సంఘాల పని.

> కామ్రేడ్
> నండూరి ప్రసాదరావు

వాలంటీర్లు

ఆహార సమస్యపై ఆందోళనలో వాలంటీర్ల ఆవశ్యకత, పాత్ర చాలా ప్రాముఖ్యతగలది పట్టణాలోని ప్రతి పేటలోను, ప్రతి గ్రామంలోను ఈ వాలంటీరు దళాలను నిర్మించాలి. కులమతాలతోనూ, వయస్సులోనూ నిమిత్తం లేకుండా ప్రతివారిని ఈ దళాలలో చేర్పవచ్చు. బొంబాయిలో ఉన్న వారి ప్రభుత్వ [illegible] కమ్యూనిస్టుపార్టీ రెడ్‌గార్డ్సును నియమించింది. వీరు అచ్చటవుండి, సరుకులను కొను [illegible] వచ్చిన స్త్రీలపై పోలీసులు గావించే జులుమును అరికట్టుటకున్నూ, డిపోలలో పనిచేసేవారు దొంగతనంగా సరుకును దాటవేయటాన్ని కనిపెట్టి పట్టుకొనుటకున్నూ, కొనుటకు వచ్చి నిలబడ్డ ప్రజల బారులలో [illegible] రథము, గలభా లేకుండా సర్దుటకున్నూ, పార్లమెంట్ [illegible]. కాంగ్రెసు సోషలిస్టులు ప్రోత్సహించే అల్లరి జరుగకుండా చూచుటకున్నూ సమర్థులౌతున్నారు. మలబారులో ఈ వలంటీర్లు, రహస్యంగా దాచబడ్డ నిల్వసరుకులను బహిరంగపర్చి మార్కెటుకు తెప్పించగల్గుతున్నారు. కృష్ణాజిల్లా, కూచిపూడిలోకూడా వాలంటీర్లు [illegible] కాణాలముందు నిలబడి కంట్రోలు ధరలకు సరుకులు నమ్మించగల్గారు. దాటవేసే సరుకును పట్టుకున్నారు. ఈ విధంగా, నేడు మన ఆహార సమస్యా పరిష్కార మార్గమంతా వాలంటీరు దళాల నిర్మాణం, కృషిమీదనే ఆధారపడివుంది.

వాలంటీర్లు చేయవలసిన ముఖ్యవిధులివి: ధాన్యాన్ని డిపోలలో అమ్మకంలో సహాయపడుట; కొనుటకు వచ్చిన జనులలో త్రొక్కిసలాటలు, గలభాలు లేకుండా [illegible]: అందరకు వంతుల ప్రకారం సరుకుల విప్పించ [illegible]: దురాశాపరులగు కొందరు షాహుకార్లు కూలీకి [illegible] పే కొనుగోలుదారులను కనిపెట్టుట; నల్ల [illegible] వేసే ప్రయత్నాలను అరికట్టుట; ఆహార సంఘాలు [illegible] పనులు చేయుట. (జనాభా లెక్కలను తయారుచేయుట, మొదలగు) కంట్రోలుధరలను ప్రజలకు తెలియచేయుట. మరొక ముఖ్య విషయమున్నది: ప్రజా వాలంటీరు దళాలే ఆహార సమస్యపై జరుగబోవు దోపిడీలు, దొంగతనాలు మొదలైన అరాచక చర్యలను నివారించగల్గుతారు. జపాను బాంబులు పడుటమే తడవుగా బోనుముతావారు. కాంగ్రెసు సోషలిస్టులు, ట్రాట్కీయిస్టులు, ఇతర జపాను ఏజంట్లు అందరూ ఆహార సమస్యపై బ్రహ్మాండమగు అరాజక చర్యలను బయలుదేరదీయ సిద్ధంగా ఉన్నారు. కలకత్తాలో ఇలాంటి ప్రయత్నాలు జరిగాయి. ఇతరచోట్ల కూడా చేయుటకు సిద్ధంగా ఉన్నారు. ఇదే గనుక ప్రజలు అరికట్టలేకపోతే ప్రభుత్వ విశృంఖల దారుణ చర్యలకు అవకాశమిచ్చిన వారమౌతాము. ప్రజలలో అరాజకం, విభేదాలు ఎక్కువజేసిన వారమౌతాము. ఈనాడు లూటీలు, దొమ్మీలు జరుగుతే దేశం గొంతుకకోయుటేగాని ఆహార సమస్యను పరిష్కరించు మార్గంకాదని తెలియజేయాలి.

మరియు, యిటువంటి వాలంటీరుదళాలే రహస్య ధాన్యపునిల్వ కొట్ల ఆచూకీతీసి, ఏ విధమైన అరాజకమునకు తావీయకుండా మార్కెటుకు తీసుకురాగల్గుతారు. ఇట్లా [illegible] దోపిడీలకు తావివ్వకుం[illegible]

[illegible] కాదు. ప్రజలందరూ ఐక్యమై [illegible] పిమ్మట, ఈ విల్లేజ్ [illegible] తెల్పండి [illegible] ఎంతమాత్రం [illegible]

నిషేధించబడినవి

వెంటనే ప్రజాసేవకులు కృషిచేయవలసిన పద్ధతులు [illegible] వర్గాల్లో [illegible] కొన్ని పనులు చేయుటవల్ల సమస్యను [illegible] మాత్రమే, మనమే పంచమాంగ [illegible] చేసినవారము గాని, ప్రోత్సహి[illegible] అవుతాము. కాబట్టి దేశభక్తులు [illegible] జాగ్రత్తగా గుర్తించాలి.

[illegible] దోపిడీలు, దొమ్మీలు జరుగనీయవద్దు. [illegible] ఐక్యత క్షీణించేటి: ప్రభుత్వపన్నాగాల [illegible] నినాదాల నరమటకు సంస్థ [illegible] కార్యాచరణకు పూనుకోవాలి.

ఆందోళనలో సంస్థ [illegible] ప్రజలు [illegible] గంటలోకి దిగునట్లుచేయాలి.

జాతియైక్యత, జాతీయరక్షణ యనేవి [illegible] గడవవలసినవని భ్రమించరాదు; ఆహారసమస్యను పరిష్కరించుటలోనే దేశరక్షణను బలపరుస్తున్నాము, జాతియైక్యతను సాధిస్తున్నాము.

చిల్లరదుకాణదార్లనుమాత్రం చేయవద్దు. వారిని కూడగట్టుకొనిరా. వ్యాపారబుద్ధిగల పెద్ద షావుకారులు, [illegible] వ్యాపారస్థులను, జమీందార్లను [illegible] గట్టుకు రావచ్చునని గుర్తుంచుకోవాలి.

అంగళ్ళవద్ద స్త్రీలకు ప్రత్యేకదుకాణాలు [illegible] పైననే స్త్రీ పద్యమాన్ని నిర్మించవచ్చునని గు[illegible] కుల మతభేదాలు, ఘోషా, అస్పృశ్యత, మొదలగు దురాచారాలు ఈ ఆహారసమస్యలలో [illegible] మౌతున్నాయని తెలుసుకోవాలి.

ప్రజలకు వెనుకబడ్డామని దిగులు చెందకు[illegible] సమస్య తీక్షణత్వాన్ని వారే ముందు గుర్తించి[illegible] ఆహారాన్ని సంపాదించే మార్గాన్ని తెల్పవలసింది మనమే.

ఐక్యతాబలాన్ని మరువవద్దు. ప్రజాఐక్యతవల్లనే ప్రజలకు ఆహారం సమకూడగలదు. జాతీయరక్షణ బలపడగలదు.

జపానును మరువవద్దు. దేశంలో అరాజక [illegible] కులు జపాను వైపుకు చేయవలసిన పనిని [illegible] చేసినవారమని మర్చిపోవద్దు.

ఆహారసమస్య అపాయాన్నీ కల్గించగలదు: [illegible] అవకాశాన్ని కల్గించగలదు దీన్ని పరిష్కరించలేకపోయామా, ఫాసిస్టులరాజ్యం సంభవించుతుంది. [illegible] పరిష్కరించామా జాతీయ స్వాతంత్ర్యమే మన [illegible] మౌతుంది.

ప్రజాశక్తి ప్రచురణాలు

★★★

⊛ మన లెనిన్	0	6	0
⊛ వాళీశ్రీణుల వెనుక	0	8	0
ఫాసిస్టు ప్రతికూల గీతాలు	0	6	0
దేశభక్తులు	0	8	0
⊛ గెరిల్లా	0	6	0
చైనా గెరిల్లా యోధులు	0	5	0
⊛ ప్లీనం తీర్మానాలు	0	6	0
⊛ ఆర్గనిజేషనల్ రిపోర్టు	0	4	0
⊛ జోసెఫ్ స్టాలిన్	0	4	0
పాకిస్థాన్: జాతుల సమస్య	0	6	0
ఆహార సమస్య	0	4	0

(⊛ అయిపోయాయి)

అర్జెంట్ అనా లేకుండా సాగిపోతూంది. అర్థుకు [illegible] చుట్టుముట్టి ఉరిదీయబోతుంటూ ముం దుకే, మున్ముందుకే సాగిపోతూంది. సోవియట్ రెడ్ ఆర్మీ విజయయాత్ర. ప్రపంచ ప్రజల స్వాతంత్ర్య యాత్ర.

[illegible] మిల్లరోవో. వోరోషిలోవ్‌గ్రాడ్, [illegible] వెలికీలూకీ. [illegible] నాజీలనుంచి రెడ్ ఆర్మీ తిరిగి వశపరచు కున్న ప్రదేశాల్లో [illegible]. స్టాలిన్ [illegible] యుద్ధ చరిత్రలలో వట్టుబడిన సైనికులు, [illegible] ఇక లెక్కలేదు. స్పష్టంగా [illegible] దూరదృష్టిగల సోవియట్ నాయకులు అనా దన్నట్టు, సోవియట్ యుద్ధ రంగాలు నాజీ సేనలకు [illegible] సమాధి భూములౌతున్నాయి. ఆ రంగాల్లో నాజీ మిలిటరీ యంత్రానికి అంత్యక్రియలు జరుగు తున్నాయి.

2 లక్షలకు - 80 వేలే!

స్టాలిన్‌గ్రాడ్ రంగంలో రెండు లక్షల నాజీసేన రెడ్ ఆర్మీ అదికత్తెరలో చిక్కుబడ్డ సంగతి పాతదే. చిక్కినదగ్గరనుంచి రెడ్ ఆర్మీ ఆ సేనను తరగదీసు కుంటూ వస్తుంది. మొన్నటికి ఆ రెండు లక్షల్లోను [illegible] మిగిలారు. మీ ప్రాణా లను [illegible] అని సోవియట్ సేన వి [illegible] నాజీల కిది కల [illegible] సోవియట్ ప్రజాప్రభుత్వాన్ని అమానుష [illegible] ఈ నాజీలకు. ప్రాణాలతో రెడ్ ఆర్మీ [illegible] వీరి నాయకులు [illegible] తమ సేనకు వస్తున్న గతిని కప్పిపెట్టి. [illegible] వల్లగా ఇదివరకే బయటికి [illegible] ఎలాగో తెలియదు వారికే. ఈ సేనకు అంత్య క్రియలు సాఫీగా సాగుతున్నాయి. స్టాలిన్‌గ్రాడ్ [illegible] వున్న సోవియట్ సేనలకు, వగర్ధం పెడ [illegible] వున్న రెడ్ ఆర్మీకి మధ్య 26 మైళ్ళదూర [illegible] వార్తలు.

జర్మనులకు వుపద్రవం

స్టాలిన్‌గ్రాడ్ రంగంలో పరిస్థితులు ఇలావుండగా, [illegible] రాస్టావ్ రంగంలోను, ఉత్తర కాకసస్ రంగం లోను రెడ్ ఆర్మీ అమోఘ విజయాలను సాధించు కుంటూ ముందుకు పోతూంది. ఈ రంగాలకో జరుగు తున్న యుద్ధాని కంతటికి ప్రధాన లక్ష్యం రాస్టావ్, [illegible] వగరాలు. రాస్టావ్ నగరంయొక్క [illegible] గురించి ఇదివరకే తెలుసుకొన్నాం. [illegible] ఉత్తర కాకసస్ రంగంలోని జర్మను సేనలు [illegible] రాస్టావ్ వైపు పోవాలంటే, అది [illegible] సాల్స్క్ నగరాలగుండానే పోవల్సి [illegible] వుంది. ఈ రెండింటిలో సాల్స్క్ నగరానికి ఇదివరకే రెండువైపులనుండి ప్రమాదం ముదురుతూ వుంది. ఈ నగరానికి వుత్తరాన యాభై మైళ్ళదూరంలో [illegible] మంది. వాయవ్యదిక్కున 32 మైళ్ళ దూరంలోవున్న వెసెల్యినగరంనుండి, రెడ్ ఆర్మీ సాల్స్క్ మీదికి సాగి వస్తూవుంది. కాబట్టి ఉత్తర కాకసస్‌లోని జర్మను సేనలకు మిగిలివున్న మార్గం ఒక్క టిఖొరెట్స్క్ మాత్రమే అవాలి. ఈ నగరానికికూడా ఇప్పుడు రెడ్ ఆర్మీనుంచి వుపద్రవం [illegible] వుంది. దిగువ డాన్ రంగంలో ఇటీవం [illegible] తీవ్రమైన జర్మను ప్రతిఘటనను ఎదు [illegible] క్రోపోట్కిన్ అనే నగరాన్ని సమీపించాయి. [illegible] టిఖొరెట్స్క్‌కి 120 మైళ్ళదూరంలో వేవుంది.

సవరణ

ఈ పంచిక 8 వ పేజీ, మొదటికాలంలో "[illegible] 100 కి 5 చొప్పున పెరిగితే....తీర్మానించ బడింది." అని వుంది. తీర్మానం వీగిపోయి దని పాఠకులు చదువుకోవాలి.

సోవియట్ విజయ పరంపర

అదొక మహాప్రవాహం!

ఇది యిలా వుండగా యీ నగరానికి ఆగ్నేయ దిక్కునుండి కూడా సోవియట్ సేనలు సాగివస్తు న్నాయి. ఈ నగరాన్ని గ్రాజ్ని, బాకు చమురుగనులతో చేర్చే రైలు మార్గాన్ననుసరించి ఎర్రసైన్యం ముందుకు వస్తూంది. లోగడ గ్రాజ్ని చమురుగనుల కోసం వచ్చి గత్తివ జర్మను సేనలు మాజ్దాక్ దగ్గరఆగిపోయాయి. గతవారంలో సోవియట్ సేన మాజ్దాక్‌ను తిరిగి వశ పరచుకొని, ముందుకు సాగి ప్రోఖ్లాద్‌నయా మొద లయిన ప్రదేశాలను వశపరచుకుంది. ఈ వారంలో జార్జియవ్స్క్, మినరాల్నియవోదీ నగరాలు సోవి యట్ సేనల వశమయాయి. ఇంతేకాకుండా ఈ రైలు మార్గానికి రెండువైపులాకూడా ఎర్రసేన విజృంభించి రాస్టావ్ దిక్కుకి సాగుతూంది. ఇలా సాగుతూన్న సేనలు దక్షిణాన క్రొపోట్కిన్ నగరాన్ని, ఉత్తరాన బుదెనోవ్స్క్ నగరాన్ని, కూడా వశపరచుకున్నాయి. అంతే, ఈ రైలుమార్గం (రాస్టావ్-కాకసస్) మీద వున్న జర్మనుసేనల కుడి ఎడమ పార్శ్వాలమీదకూడా ఒత్తిడి ప్రయోగిస్తూ రెడ్ ఆర్మీ ముందుకు పోతున్న దన్నమాట.

బుదెనోవ్స్క్‌ను స్వాధీనం చేసుకోవడంవల్లఇక్కడి సోవియట్ సేనలకు కాల్మక్ సేనలకు మధ్య ఒక చక్కని మార్గమేర్పడింది. ఈ నగరానికి వాయవ్య దిక్కున ఉన్న డ్లాగోబార్స్కీ అనే మరొక రైల్వే నగరంకూడా సోవియట్ సేనల వశమయింది. అక్కడికి వాయవ్యంగా 75 మైళ్ళ దూరంలోవున్న వొరోషిలావ్స్క్ నగరపరిసరాలకు సోవియట్ సేనలు చేరుకున్నాయి. ఈ విజయాల ఫలితంగా ఇక్కడి ఎర్రసేనలకు జర్మనులనుండి పార్శ్వ భయం లేకుండా పోయింది. ముఖ్యరైల్వే కేంద్రమయిన ఆర్మవిర్ మీదికి, అటుపైని టిఖొరెట్స్క్‌పైకి, ఏక ముఖంగా దండెత్తడానికి అవకాశం ఏర్పడింది.

ఇలాటిఖొరెట్స్క్‌కి ప్రమాదం హెచ్చుతూ ఉండటం వల్ల జర్మనులకు ఈ మార్గంకూడా [illegible] సూచనలు లేవు. అంటే ఉత్తర కాకసస్‌లోని జర్మను సేన రెడ్ ఆర్మీ వలలోంచి తప్పించుకోవడం దుస్సాధ్యమవుతున్న దన్నమాట.

మరొక వైపునుంచి

ఈ ఎత్తుగడలవల్ల ఉత్తర కాకసస్‌లో జర్మన్ సేనలు సోవియట్ అదికత్తెరలో చిక్కుకోవడమే కాకుండా, రాస్టావ్‌కి ఈ రంగానికి ఏలాంటి సంబంధం లేకుండా తెగిపోతుంది.

ఇలా విడబడిపోతున్న రాస్టావ్ నగరానికికూడా అన్ని వైపులనుంచి ప్రమాదం హెచ్చుతూంది. స్టాలిన్‌గ్రాడ్ - సాల్స్క్ రైలు మార్గంమీదుగాను, గ్రాజ్ని - టిఖొరెట్స్క్—రాస్టావ్ రైలు మార్గంమీదుగాను, వస్తున్న సోవియట్ సేనలేకాకుండా, వొరోనెష్ నుంచి బయలుదేరిన సేనలుకూడా అంతకంతకూ రాస్టావ్‌ను సమీపిస్తున్నాయి. వొరోనెష్ – రాస్టావ్ రైలుమార్గంలోవున్న మిల్లిరోవో నగరాన్ని ఇదివరకే చుట్టుముట్టి ముందుకు పోయారు. ఈ నగరాన్నిప్పుడు పూర్తిగా వశపరచుకున్నారని వార్త. వొరోనెష్‌కు దక్షిణంగా రెడ్ ఆర్మీ నిన్నమొన్న మరొక కొత్త దాడి ప్రారంభించింది. మొన్నటికే ఈ విజృంభణలో 600 ప్రదేశాలు అపార యుద్ధసామగ్రి వశమయాయి.

రాస్టావ్‌ను ఇలా అన్ని వైపులనుంచి కమ్ముకొని వస్తున్న ఎర్రసేన కొన్ని ప్రాంతాలలో ఆ నగరానికి 60 మైళ్ళ దూరంలోనే వున్నదట. పరిస్థితులను చూస్తుంటే నాజీలు కాకసస్ రంగాన్ని ఖాళీచేసి పోవడా నికే నిశ్చయించినట్లుంది. కాని, ఎటుతప్పించుకొని పోగలరు? రాస్టావ్ నగరం ఇంకెంతోకాలం నాజీల చేతులలో వుండబోదు.

ఉత్తరాన

దక్షిణాంలో పరిస్థితులు ఇలా వుండగా, అటు లెనిన్ గ్రాడ్ రంగంలో కూడా సోవియట్ సేనలు విజృంభిస్తు న్నాయి. కొంతకాలం నుంచి మార్షల్ టిమోషెంకో లెనిన్‌గ్రాడ్ రంగంలో వుంటున్నట్లు తెలిసింది లెనిన్ గ్రాడ్ చుట్టూవున్న జర్మన్ వలయంలో ఉత్తంకొన అయిన ష్లుసెల్బర్గ్ నగరంమీద సోవియట్ సేనలు చాల ఒత్తిడి తెస్తున్నాయి. ఇంకా దక్షిణంగా వెలికీలుకీ రంగంలో సోవియట్ సేనలు లాట్వియా సరిహద్దు వైపు సాగుతున్నట్లు ఇది వరకే విన్నాం. దీనివల్ల

ప్రపంచ యుద్ధసమీక్ష

అక్కడి జర్మన్ సేనలకు సప్లయి కేంద్రమైన రీగా నగ రానికి రెడ్ ఆర్మీ బాధ తగులుతుంది. అటు లెనిన్‌గ్రాడ్ ముట్టడినుంచి సోవియట్ సేనలు విముక్తి పొందుతే, అవికూడా ఈ రంగంలో జర్మనుల పని పట్టగలవు.

ఇలా ఎక్కడికక్కడ నాజీసేనలను ఛిన్నాభిన్నం జేసి హతమార్చడం సోవియట్ నాయకులు ఏనాడో వేసుకున్న ప్లాను చర్చిల్ మాస్కోకు వెళ్ళినప్పుడే స్టాలిన్ అతనికి ఈ ప్లాను వివరించాడని, ఆ ప్లాను ప్రకారమే ఈనాడు అంతా జరుగుతూ్న్నదని బ్రిటిష్ మిలిటరీ నాయకులు అనుకుంటున్నారు.

సోవియట్ నాయకుల ప్లాను తెలిసినప్పటికి బ్రిటిష్ అధికారులు వాటి కెలాంటి చేయూత నివ్వా లనుకున్నారో వారికే తెలియాలి. ఉత్తరాఫ్రికా సం రంభం ఏమేమో సాధిస్తుందన్నారు. కాని అవేవీ జరక్కముందే నాజీలు ట్యూనీషియాలో అదనం సేనల్ని కూర్చుకొని జాగ్రత్తపడ్డారు. ఇప్పుడు మిత్రరాజ్యాల నాయకులలో, వర్షం, బురద, అడ్డం వస్తున్నాయని కొందరు, రోమెల్ అదనం సేనల్ని [illegible] కున్నాడు, ఇకముందు పని కష్టంమీదకాని [illegible] కొందరు వ్యాఖ్యానాలు ప్రకటిస్తున్నారు. అంతా [illegible] మీద ఇంటి నడకనుకొనే బయల్దేరారు కాబోలు!

ఈ వైఖరి ఇక తగదు. యూరప్ [illegible] రాజ కీయ పరిస్థితులు మిత్రరాజ్యాలకే అనుకూలంగా వున్నాయి. ఫ్రాన్సులోని కమ్యూనిస్టుపార్టీ [illegible] పక్షంతో చేతులు కలిపింది నాజీలమీద. వారి [illegible] చర్యలమీద తిరుగుబాటు నానాటికి తీవ్రమౌతూ [illegible] హాలండ్, బెల్జియం, దేశాలలో ప్రజలు నాజీ వర్గా [illegible] అంతరాయాలు కలిగిస్తున్నారు. యుగోస్లావియా [illegible] గొరిల్లా విజృంభణ నానాటికి హెచ్చుతూంది. రుమేని యాలో అలజడి - ఇటలీలో అసంతృప్తి రెడ్ ఆర్మీ విజయ పరంపరలు ఈ ప్రజాశక్తుల్ని ప్రోత్సహిస్తు న్నాయి. "ఆఫ్రికా రంగం పూర్తిచేసుకోనో, లేకపోతే మరొక వైపునుంచో వేగిరంవచ్చి రెండో రంగం ప్రారంభించండి—అప్పుడు చూడండి నాజీలపాట్లు!" అంటూ ఆహ్వానిస్తున్నారు. ఆక్రమిత యూరప్ ప్రజల వీరికి, చరిత్రకు మిత్రమండలి జవాబేమిటి?

బ్రిటిష్ విమానాలు బెర్లిన్ మీద విమానదాడి ప్రారం భించాయి. వరుసగా రెండురోజులు దాడి జరిగింది. రెండుమూడు రోజులు జరిపి పూరుకుంటే లాభంవుం డదు ఈ విమానదాడులు ప్లానుప్రకారం జరుపుతేనే ప్రయోజన వుండగలదు దానికి కలిసివచ్చేలా, త్వర లోనే రెండోరంగాన్ని కూడా ప్రారంభిస్తారని ఆశ.

ఆసియాలో

ఇటు ఆసియా రంగంలో-బర్మాలో మిత్రమండలి సేనలకు జపాను సేనలకు మాయునది ప్రాంతంలో ముఖాముఖి సంఘర్షణ ప్రారంభమయింది. ఈ ప్రాం తంలో రాథెడాంగ్ కోసం రెండు పక్షాలకు తీవ్ర యుద్ధం జరుగుతూంది. ఆ పైని విశేషాలేమీలేవు ఇంకా తూర్పున న్యూగినీలో సానన౦ద అనే ప్రదేశంలో మిత్రమండలి సేనలు జపాన్ సేనల్ని ఛేదించుకొని ముందుకు పోయాయి ఈ ప్రదేశం పోవడంతో [illegible] జపానువారికి [illegible] మాట దీనితో న్యూగినీలో జనరల్ మాక్ ఆర్థర్ కొత్త దాడి ప్రారంభించాడు. అక్కడ జపాన్‌కు [illegible] రెండు ముఖ్య స్థానాలు-లే, సాలమువా లనుండికూడా జపానును తరిమికొట్టడం వీరి వుద్దేశం.

— కామ్రేడ్ కాపీ మోహన్‌రావు



దేశభక్తులకు హెచ్చరిక!

(కామ్రేడ్ కొండపల్లి సీతారామయ్య)

విధ్వంసకచర్యలవల్ల మన దేశానికి స్వాతంత్ర్యం రాకపోగా, నిరంకుశాధికారం పూర్వంకంటె బలపడి, ప్రజల మనోధైర్యం సన్నగిలుతుందని ఈ అయిదారు నెలలనుంచీ కమ్యూనిస్టులు ప్రచారం చేస్తున్నారు. అలాంటిచర్యలవల్ల ప్రజలలో ఐక్యతకూడా తగ్గునవు తుందని ఆందోళన చేస్తున్నారు.

ఇందుకు నెల్లూరు జిల్లాలో.........అనే గ్రామం చక్కని ఉదాహరణ. ఆగస్టు 9 వ తేదీని చెలరేగిన ప్రతిఘటనవిజృంభణ యీ గ్రామాన్ని కూడా ఊపింది. అది చాలా పెద్దగ్రామం. యువకులందరికీ దేశభక్తి మెండు. స్వాతంత్ర్య సంగ్రామంలో తమఊరు వెనుక బడరాదనే ఉద్రేకంతో యువకులు నడుం బిగించారు. ఆ గ్రామంలోని రైల్వేస్టేషను, థాణా, తగులబెట్ట బడ్డాయి. కరణం యింట్లోఉన్న రికార్డు ధ్వంసం చేయబడింది.

యెదురుదాడి

ఈ తాత్కాలికావేశం చల్లబడిన తర్వాత, ప్రభు త్వం ఎదురుదాడి ప్రారంభించింది సుమారు 30, 40 మంది యువకులపై కేసులు పెట్టారు. ఊళ్లో [illegible] నివసించిన వారివల్లా తావమోసారు. కొద్దిమంది యువ [illegible] చేసిన పనికి గ్రామస్థులందరిపై రు 30 000 సాముదాయిక జరిమానా విధించారు. కొందరు తమ పిల్లలపై కేసులు తీసివేయవలసిందని ఉద్యోగు లకు అందజేశారు. ప్రక్కగ్రామాల నుంచి కలహా నివృత్తినిమిత్తం కొందరు దేశభక్తులు అహూతు వెళ్లా రు. ప్రజలే భయపడి అవకాశం లేకుండా చేశారు. ఇంత భయపడిపోయారేమండీ? అని ఆ [illegible] అడిగితే, అతడు చెప్పిన జవాబు యిది. "మొదట యిలా అనుకో లేదండీ! ప్రభుత్వమే పోయిందనుకున్నాం. కాని, చివ రకు మా చర్యలు మాకే కోలుకోలేని దెబ్బకొట్టాయి!"

గ్రామంలో చీలికలు

డిసెంబరు మొదటి వారంలో జరిమానా వసూలు చేయడానికి ప్రభుత్వాధికారులు పూనుకున్నారు. కిస్తులు చెల్లించే సమయంవరకు ప్రజలు గడువుకోరితే, తాహ సీల్దారు నిరాకరించాడు. ఇక వసూలుచేసే పద్ధతికి వద్దాం. ఆ గ్రామమంతకూ పెద్ద షాహుకారుకుఒక్క పైసకూడా పన్నులేదు. గ్రామంలో సగం అనాథగా వున్న మహమ్మదీయులకు పన్నులేదు. 4 యకరాలు గల ఒక రైతుకు రు. 5 అయితే, 2 యకరాల రైతుకు రు. 30 పన్ను! పన్ను విధించబడని పెత్తం దారు కర్రపుచ్చుకొని, "ఇప్పటికైనా పేచీలులేకుండా త్వరగా పన్ను చెల్లించుకొండి. మనం చేసిన తప్పు లకు ప్రభుత్వాన్ని నిందిస్తే లాభం ఏమిటి? ఇంకా మనకనేక అవసరాలున్నాయి." అంటూ ఉపన్యాసా లిచ్చాడు. కేసులలో ఉన్న యువకుల్ని విడిపించే నిమిత్తం, వారి తల్లిదండ్రులు హడావుడిగా అప్పులు తెచ్చి పన్ను చెల్లించారు ఇతర రైతులు. తమపై తక్కువ పన్ను విధించవలసిందని ఎవరిమట్టుకువారు గ్రామ కరణంవద్దకు గ్రామ పెత్తందారువద్దకు కాళ్ళు బలపాలు కట్టేవరకు తిరిగారు. కొందరివద్ద గ్రామ పెత్తందారు, కరణ , లంచాలుతీసుకొని, సిఫార్సులు చేయడం. తహసీల్దారు సొమ్మేమి పోయింది? తనకు నైవేద్యం ముట్టుకుంది! మొత్తం జరిమానా వసూలౌ తుంది! ఏ రైతుకు ఎంత పన్ను పడితేనేం?

విజయం ప్రభుత్వానిది

ఈ విధంగా రు 30,000 జరిమానా 3 రోజులలో వసూలయింది కాని, ఫలితం? ఏ కాంగ్రెసువాది అయినా గ్రామంలో ప్రవేశిస్తే, అతనిని ప్రతిమారి గ్రామంనుండి పంపివేసేస్థితికి ప్రజలు వచ్చారు. పన్ను వసూలుచేసిన విధానం ఒక న్యాయ పద్ధతిగా లేనందున రైతులలో రైతులకు ద్వేషాలు పెరిగాయి. గ్రామంలో వున్న పార్టీలు రెండూ ఇదివరకుకంటె బలపడ్డాయి. మళ్ళీ తమ గ్రామానికి ప్రమాదం వస్తుందేమోనను భయంతో కొందరు గ్రామంలో చందాలు వేసుకొని రైలుపట్టాలవద్ద, ఇతర స్థలాలవద్ద, కాపలా ఉంచడం మంచిదని సలహా నివ్వడం మొదలు పెట్టారు. ఈ విధంగా, ప్రభుత్వమే ఆ గ్రామంలో తాత్కాలికంగా విజయం సంపాదించింది.

ఈ గ్రామంలో ఏర్పడిన పరిస్థితులవల్ల గుణపాఠం నేర్చుకొని, ఇతరగ్రామాలలో ఇప్పుడైనా ఐక్యతకై కృషిచేసి, ప్రజల మనోధైర్యాన్ని కాపాడవలసిదిగా దేశభక్తులందరికీ హెచ్చరిస్తున్నాను.

పల్లెలలో ఐక్యత

నేటి జాతీయ-అంతర్జాతీయపరిస్థితులలో ఐక్యతకై పోరాటమొక్కటే స్వాతంత్ర్య పోరాటం. ఈ విష యాన్నిగురించి ప్రజలకు బోధిస్తూ, తెనాలితాలూకాలో అమృతలూరు వగైరా 6 గ్రామాలలో కమ్యూనిస్టులు తీవ్రకృషి గావించారు కాంగ్రెసు - ముస్లింలీగ్‌ల మధ్య ఒడంబడిక, కాంగ్రెసు నాయకుల విడుదల కోరుతూ 1500 మంది ప్రజలు సంతకాలు చేశారు. "తథ్యమయా...." పాటపాడుతూ, సాధువుల వేష ములతోను, బుర్రకథలద్వారాను, ఐక్యతా ప్రచారం జరిగింది. పార్టీ నిధికి రు. 150 లు వసూలయింది. రంగాముతారు, రాయిముకాకు, పలుకుబడిగల కొన్ని గ్రామాలలో కమ్యూనిస్టు ప్రచారకులు కొంత వ్యతిరేక తను ఎదుర్కోవలసివచ్చింది. కొందరు దేశభక్తులు ఐక్యతావుద్యమాన్ని అంగీకరించి, ప్రచారకులకు సహా యాన్నిచేశారు. 50 ఇండ్లవద్ద రు. 5 లు వసూలు చేసియిచ్చారు.

ఒక బీద మహమ్మదీయ స్త్రీ ఐక్యతా సందేశాన్ని విని, కష్టార్జితమైన 0-1-0 పార్టీ నిధికి యిచ్చింది, ఒక కాని యివ్వగలదనుకొన్న ఒక రైతుస్త్రీ 0-4-0 ఇవ్వడం చూసి, ప్రచారకు లాశ్చర్యపడ్డారు. స్థానిక పార్టీ కమిటీచే నిర్ణయించబడిన కోటాలను ఈ అయిదారు గ్రామాలలో పూర్తిచేశారు.

గుంటూరు తాలూకా

తాడికొండలో పార్టీ సభ్యులు, సానుభూతిపరులు కలిసి 5 దళాలుగా ఏర్పడి, 16 గ్రామాలలో 5175 మంది ప్రజలచే జిన్నాకు విజ్ఞప్తిపైన, కాంగ్రెసు నాయకులకు విజ్ఞప్తిపైన, వైస్రాయికి మహజరుపైన, సంతకాలు చేయించారు తాడికొండ గ్రామ ముస్లిం లీగు అధ్యక్షుడు ఐక్యతా సందేశానికి ఉప్పొంగి, 60 మంది ముస్లిం లీగు సభ్యులచేత- 115 గురు ఇతర ముస్లిములచేత, జిన్నాకు విజ్ఞప్తిపై సంతకాలు చేయించాడు. ఈ ప్రచారంలో కొందరు పానిస్టు ఏజంట్లు ప్రజలనుండి తాము దూరమవుతూన్నట్లు తెలుసుకొని, రహస్యంగా గోడలమీద కమ్యూనిస్టు లకు వ్యతిరేకమైన వాక్యాలు వ్రాశారు పార్టీనిధికి ఈ గ్రామాలలో మొత్తం రు 65-14-9 వసూలయింది. ఒక ఎద్దు, ఒక ఆవు, ఒక గడియారం, 2 కంచు పాత్రలు, 3 గ్లాసులు, ఒక కొడవలి, కూడ పోగయ్యాయి.

తాడికొండలో వ్యవసాయ కూలీలు 200 యకర ముల బంజరు భూమికి మహజరుపెట్టగా, అధికారులు 90 మంది రైతుల్ని వురిగొల్పి, ఆ భూమికి అర్జీ పెట్టించారు. కాని, కమ్యూనిస్టులు రైతులలో గావిం చిన ప్రచార ఫలితంగా, వారిలో 75 గురు తమ అర్జీని ఉపసంహరించు కున్నారు.

నరసారావుపేట తాలూకా

నరసారావుపేట తాలూకా, చేబ్రోలు గ్రామంలో పార్టీఫండుకు దప్పో వేసినవిగాక, జొన్నలు 7 [illegible] కె౦, సజ్జలు 3 సోలలు, కొర్రలు 14 మానికెలు, వరిగెలు 2 సోలలు, వసూలయాయి. మొత్తం ధాన్యం అమ్మితే, రు 5-6 6 వసూలయింది.

కొత్తపాలెం

దివితాలూకా (కృష్ణా)లో కొక్కిలిగడ్డ [illegible] కొత్తపాలెంలో జరిగిన ఐక్యతా ప్రచారంవల్ల [illegible] పల్లె గ్రామాలలో రాజకీయ చైతన్యం వృద్ధి [illegible] చున్నది.

కాటూరు

కాటూరు (కృష్ణా) యువకులు పార్టీ [illegible] పని ష్టిగా వరికుప్పలు వేశారు రైతులు మామూలు [illegible] కంటె అదనంగా యిచ్చి, పార్టీ యెడల తమ అభిమా నాన్ని కనపరిచారు. 3 రోజులలో 17 యు॥ భూమిలో కట్టెపేళ్లు వేశారు, తత్ఫలితంగా రు 60 వచ్చాయి.

తలమంచిలి

నెల్లూరుజిల్లా, తలమంచిలిలో "ప్రజాయుద్ధం" అనే బుర్రకథ బుడబుక్కల జోస్యం, బహిరంగ సభలు గ్రామస్థుల్ని విశేషంగా ఆకర్షించాయి.

విలాసవిల్లి

అమలాపురం తాలూకా, విలాసవిల్లి గ్రామంలో కిరసనాయిలు కొద్దిమంది ధనికులకు 2 సేర్ల చొప్పున బీదలకు ½ సేరు చొప్పున, అమ్ముతూంటే స్థానిక కమ్యూనిస్టులు ప్రజలలో తీవ్రంగా ప్రచారం చేసి, ప్రతివానికి అధమం ½ సేరు చొప్పున అయినా అమ్మే ట్లు చేశారు.

సంతకాలతో ప్రారంభమైన ఐక్యతా ఉద్యమం, క్రమంగా ప్రజల ప్రతిసమస్యను పరిష్కరించడానికి తోడ్పడుతోంది. ప్రతి గ్రామంలోను దేశరక్షణ కార్య క్రమంపై ఐక్యత సాధింపబడితే, నిరంకుశాధికార వర్గం లొంగక తప్పదు.

పుస్తక పరిచయం

బీళ్లు - దున్నేరు

ఇది సుప్రసిద్ధ రష్యన్ రచయిత మైకేల్ షోలా కోవ్ రచించిన "వర్జిన్ సాయిల్ అప్‌టర్న్‌డ్" అను గ్రంథానికి అనువాదం. విశ్వసాహిత్యమాలవారి 25 వ ప్రచురణ.

విశ్వసాహిత్యమాల సోషలిస్టు వాఙ్మయాన్ని ప్రక టించి ఆంధ్రులకు ఎంతో సేవ చేస్తూంది. సామ్రాజ్య వాద యుద్ధదశలో ప్రభుత్వ నిర్బంధానికి గురియై, పబ్లిషరు, సంపాదకులు, జైళ్లకుపంపబడ్డారు. ప్రెస్సును ప్రభుత్వం స్వాధీనం చేసికొంది. అందుచే ప్రచురణ కొంతకాలం ఆగిపోయింది. మరల యీ పుస్తకంతో విశ్వసాహిత్యమాల ప్రచురణ ప్రారంభమయింది.

డాన్ నదీ ప్రాంతంలో నివసించే కొజాక్ ప్రజలను గురించి షోలకోవ్ ప్రపంచ ఖ్యాతిగాంచిన 8 నవలలు వ్రాశాడు. వాటిలో Virgin Soil upturned ప్రథమభాగానికి అనువాదం యిది సమిష్టి వ్యవసాయ క్షేత్రం ఆర్గనైజు చేయడం, ప్రారంభంలో వచ్చే అటం కాలు, కులాకుల వ్యతిరేకప్రచారం, రైతులఅమాయ కత్వం, వారి మూఢ నమ్మకాలు, ఇందులో వర్ణించ బడ్డాయి. ఈ పుస్తకంయొక్క తక్కిన భాగాలను కూడా ప్రకటించి, ఆంధ్ర ప్రజలకు సోషలిస్టు వ్యవ సాయ నిర్మాణం ఎలా జరిగిందో తెలిసికొనే అవకా శం కలుగజేస్తారని ఆశించుతాము.

అనువాదం వ్యవహారిక భాషలో సరళంగా వుంది. తూర్పు గోదావరి పల్లెప్రజలు వాడే ప్రాంతీయపదాలు విరివిగా దొర్లాయి. 283 పేజీలు: వెల రు 1–4–0

రెడ్ ఆర్మీ

రచయిత: ఐవర్ మాంటేగ్

అనువాదం: మహీధర జగన్మోహనరావు

ప్రకాశకులు: విశ్వసాహిత్యమాల వెల: 0-4-0

36 పేజీల యీ చిన్న పుస్తకంలో, సోవియట్ సైన్యాన్ని గురించి 50 ప్రశ్నలకు జవాబులున్నాయి. రెడ్ ఆర్మీ సైనికులకు నియబడే రాజకీయ విద్య, ప్రజ లకు—సైనికులకు మధ్యగల అన్యోన్య సంబంధం, ఆఫీసర్లకు—సైనికులకు మధ్య ఉండే సమానహోదా, మొదలైన సాధారణ సూత్రాలు మాత్రమేగాక, వివిధ శాఖలలో టెక్నికల్ అభివృద్ధిని గురించికూడా యీ పుస్తకంలో సూచించబడింది.

భాష సులభంగా, అర్థమయే శైలిలో వుంది.

పుస్తకాలకు:—

విశ్వసాహిత్యమాల, ముంగండ
(వయా) అంబాజీ పేట,
తూర్పు గోదావరి, అని వ్రాయాలి.

నర్సారావుపేటలో అరెస్టులు

నర్సారావుపేటలో 14వ తేదీ సాయంత్రం 4 గంట లకు పార్టీ ఆఫీసు నుంచి ఎర్రజెండా, జాతీయ జెండా లతో విమానదాడి రక్షణను గురించి బహిరంగసభ జరుపుటకు ఊరేగింపు లేవదీశారు. సాయంత్రం 5-30 లకు నడిబజారులో బహిరంగసభ జరుపుతుం డగా కామ్రేడ్ చివుకుల శేషయ్యశాస్త్రి (ఎ. ఆర్. పి. ఇన్‌స్పెక్టరు), కామ్రేడ్ టి కృష్ణమూర్తి, యన్. వెంకటేశ్వర్లు, బి. హెచ్. వెంకటేశ్వరరావుగార్లను అరెస్టు చేశారు. వెంటనే వీరిని పోలీసు లాకప్‌లో ఉంచి వారివద్ద పార్టీ ఆఫీసు తాళముచెవులు తీసుకుని, పార్టీ ఆఫీసులు ఫైళ్లు, రైతు, యువజన సంఘ రశీదు పుస్తకాలు, రికార్డు, తెల్ల కాగితాలు, పీపుల్సువార్, ప్రజాశక్తి ఫైళ్లు, పార్టీ పుస్తకాలు (ప్రజాశక్తి, పీపుల్సువార్ ప్రచురణలు) పార్టీ లైబ్రరీ పుస్తకాలు మొత్తం ఒకబస్తానిండా పోలీసుస్టేషనుకు చేరవేశారు. ఇవేకాకుండా ఎ. ఆర్. పి. పనిముట్లు, సైరన్ సంఘ, షోకులుగూడా తీసుకవెళ్లారు. ఆఫీసుకు సోదా అప్పుడు పార్టీమెంబర్లు ఎవరూలేరు. చుట్టూ నివసించే వారిని విచారిస్తే, మధ్యవర్తులుగూడా లేనట్లుచెప్పారు. స్థానిక ప్రభుత్వ ఉద్యోగులకు విమాన దాడిరక్షణ ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ చెప్పటమనేది ఎంతో తలకాయ నొప్పి కలిగించింది. ఒక వైపు జపాన్ బాంబులు పడి ప్రజలు పట్నాలు వదలి వెళ్లతూండే ప్రభుత్వం ప్రజలకు ఏమీ సౌకర్యం చెయ్యలేక పోగా, పార్టీ తర పున విమానదాడి రక్షణ సదుపాయాలు ప్రజలకు అర్థ మయ్యేలాగు చెప్పటం గూడా వారికి గిట్టలేదు. అనగా ప్రజల నైతిక పతనానికి దారి. స్థానిక ప్రభుత్వోద్యో గులు యీ అరెస్టుల మూలకంగా తీశారు. కాబట్టి ఇటువంటి ఉద్యోగులు గల ప్రభుత్వం భారతదేశాన్ని రక్షించలేదని ప్రజలు అనుకొనుటలో ఆశ్చర్య మేముంది!

వార్తలు - విశేషాలు

భారత దేశంలో రైల్వే కార్మికులందరికి 8 జోనుగా విభజించి, యుద్ధఅలవెన్సు కొందరికి ఎక్కువ, కొందరికి తక్కువ, మరికొందరికి యింకా తక్కువ, యివ్వాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. కాని యీ పద్ధతివల్ల కార్మికులకు తీరని నష్టం కల్గుతూంది. కనుక యీ పద్ధతిని రద్దుగావించి, రైల్వే కార్మికులందరికీ న్యాయమైన అలవెన్సు రేటు కావాలని కోరుతూ దేశమంతటా తీవ్రమైన ఆందోళన సాగుతోంది. ఈ ఆందోళన మితవాద కార్మిక నాయకులచే నడుపబడుతూన్న అఖిల భారత రైల్వే పనివారల సమ్మేళనాన్ని కదల్చింది. 30-12-42 వ తేదీని యీ సమ్మేళనం కలకతాలో, జమ్నాదాస్ మెహతా అధ్యక్షతక్రింద సమావేశమై యీ క్రింది తీర్మానములు గావించింది:

(1) రైల్వే కార్మికులకు యుద్ధ అలవెన్సు ఇచ్చుటలో యిప్పటి జోనల్ పద్ధతిని రద్దుగావించి, రు 250 లోపు జీతం తీయువారందరికి రు 30 యివ్వాలనీ, దానిని నవంబరు 42 నుండి అమలుజరుపాలనీ; రావు కమిటీ విపాద్యం ప్రకారం ధరలు 100 కి 5 చొప్పున పెరిగితే రు 1-8-0 చొప్పున ప్రతిదఫా అదనంగా అలవెన్సు యివ్వాలనీ తీర్మానించబడింది. ఈ విషయమై రైల్వే బోర్డుతో సంప్రతించుటకు 16 గురు సభ్యులుగల ఒక కమిటీ నియమించబడింది.

(2) ప్రస్తుతం యేర్పడిన ధాన్యపు కొరతవల్ల కార్మికులు అనేక యిబ్బందులు పడుతున్నారు. కాబట్టి 100 మంది కార్మికులుండే స్టేషన్‌లలో చౌక డిపోలు స్థాపించబడాలనీ, అంతకంటె తక్కువ సంఖ్య వున్న చోట్ల కార్మికులకు ఉచితంగా ప్యాసులివ్వగాని, వాగన్లలో గింజలు సప్లయి చేసిగాని, యీ సమస్యను పరిష్కరించవలసిందని కోరుతూ తీర్మానించబడింది.

పై తీర్మానాలను బలపరుస్తూ, గుంటకల్ బ్రాంచి యాజమాన్యాన చాకర్లపల్లి రైల్వే గ్యాంగు పనివారలు 3-1-43 న తీర్మానం గావించారు. ప్రమోషన్లవిషయంలోను, చాకర్లపల్లి సెక్షన్ ఇన్‌స్పెక్టరు గావించే అన్యాయాలను ఖండిస్తూ, అతన్ని ట్రాన్స్ఫర్ చేయాలని కోరుతూ, పై సభలో తీర్మానించబడింది.

మ్యునిసిపల్ కార్మికుల గోడు

ఇప్పటికి 3 మాసాలక్రితం ప్రభుత్వపు టుత్తరువు ప్రకారం, రు 89 లోపు జీతం తీయువారందరికి యుద్ధ అలవెన్సు రు 5 చొప్పున యివ్వాలని నిశ్చయించబడింది. కాని, 28—12—42 వ తేదీని సమావేశమైన కడప మునిసిపల్ కౌన్సిల్, పాకీపనివారికి రు 3 చొప్పున మాత్రమే అలవెన్సు యివ్వాలని తీర్మానించింది. కార్మికులలో యిది తీవ్రమైన అసంతృప్తికి కారణమైంది. ఆగస్టు మొదలు యుద్ధ అలవెన్సు రు 5 చొప్పున యివ్వకపోతే, పనులుమాపివేయవలసి వస్తుందని మునిసిపల్ కార్మికసంఘం జిల్లా అధికారులకు నోటీసు పంపింది.

ఇదేవిధంగా ఒంగోలు మ్యునిసిపల్ కార్మికుల సంఘం కూడా 15 రోజుల సమ్మెనోటీసు యిచ్చినట్లు తెలుస్తోంది. పరిస్థితు లీవిధంగా విషమిస్తూంటే, ప్రభుత్వాధికారులు మేల్కొని, కార్మికుల అసంతృప్తి జ్వాలలను చల్లార్చవలసి యుంది. లేపచో, కలరా, శతృదాడులవంటి ప్రమాదాలలో మ్యునిసిపల్ కార్మికులు, ప్రజలందరు, అనేక యాతన పడవలసి వస్తుంది.

తహసీల్దారు తలతిక్క

ముక్కోటినాడు, జగ్గయ్యపేటలో (కృష్ణా) హిందూ-ముస్లిం ఐక్యతను బోధించే ఒక పెద్ద బొమ్మను ప్రదర్శించారు. కాని, అది డిఫెన్సు చట్టం క్రింద నిషేధించబడినదని అక్కడి తలతిక్క తహసీల్దారు భావించి, ఊడబెరికించాడు. తన షాపువద్ద అట్టి బొమ్మలు అంటించబడకుండా చూచవలసిందని పాన కాలా అనే షావుకారుకు ఫర్మానా జారీచేశాడు!

పీచుపనివారల కనీస కోర్కెలు

యుద్ధంవల్ల మన దేశంలో పీచుపరిశ్రమ సన్నగిల్లిందనే సాకుతో షావుకార్లు కూలీలను పీడించడం ఎక్కువౌతోంది. కాకినాడలో పీచుపనివారల సంఘానికి, షావుకారుల సంఘానికీ మధ్య జరిగిన ఒడంబడిక ప్రకారమైనా కూలీరేట్లు యివ్వటంలేదు. కాబట్టి, కావుకూలి పుట్టి 1 కి 0-3-6 చొప్పున, జమ్మల కూలి పౌను 1 కి 0-0-6 చొప్పున యివ్వవలసిందని కోరుతూ కాకినాడ పీచుపనివారల సంఘం తీర్మానించింది.

కాంగ్రెసు జండాలు, సభ్యత్వ రసీదులు, నిషేధమా?

10-1-43 వ తేదీని భారత కమ్యూనిస్టుపార్టీ, తూర్పు గోదావరిజిల్లా కమిటీ ఆఫీసును (కాకినాడ) పోలీసులు సోదాచేసి అక్కడి 5 కాంగ్రెసు జండాలను స్వాధీన పరచుకున్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ, కేంద్రకమిటీ సభ్యుడైన కామ్రేడ్ సుందరయ్య సమక్షంలో ఆయన సంచీకూడా సోదాచేసి, కాంగ్రెసు సభ్యత్వరసీదును స్వాధీనపరచుకున్నారు.

ఈలాలోచీ సహించరానిది

సైదాపురం (నెల్లూరు జిల్లా)లో కామిశెట్టి చెంచురామయ్యవద్దనున్న బియ్యం రూపాయకు 4½ శేర్ల వంతున దొరకునని జనవరి మొదటి వారంలో స్థానిక యిన్‌స్పెక్టరు దండోరా వేయించారు. కాని, పోలీసు సిబ్బందితో ఆయన అంగడివద్ద హాజరై, బియ్యంలో నూకలు కలిసి ఉన్నవనే సాకుతో, 4 శేర్లు వంతున కొలిపించారు; షావుకారువద్దనున్న 48 కట్టల బియ్యం ఈ రేటుకు కొనుక్కొనవచ్చునని అతడు చెప్పాడు.

2 రోజులు యిలా గడిచింది. 48 కట్టలలో 8 కట్టలు ఖరీదు చేయబడ్డాయి కాని, మూడవరోజున స్టాకు అంతా అయిపోయినదని షావుకారు చెప్పాడు. రివెన్యూ ఇన్‌స్పెక్టరు ప్రజలకిచ్చిన వాగ్దానాన్ని గురించి జ్ఞాపకం చేయడానికి డెప్యుటేషన్ వెళ్ళితే, తానేమీ చేయజాలనని జవాబిచ్చాడు.

రాత్రివేళ రహస్యంగా దాటవేసిన ఆ 40 కట్టల బియ్యాన్ని సైదాపురం ప్రజలు జారవిడిచినందుకు విచారిస్తున్నాం. ఇకముందు వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని, యిట్టి దొంగ వ్యాపారం జరుగకుండా అరికట్టవలసిందని హెచ్చరిస్తున్నాం.

ఇదొక విజయం

ఈతముక్కల, మడనూరు, (గుంటూరుజిల్లా) గ్రామాలలో "సూ-ర్" అనే ఎరువుతో రాగి ధాన్యం పండించుకొని తింటారు. కాని, అక్కడి వ్యాపారస్థులు దాన్ని బస్తా 1 కి రు 42 చొప్పున అమ్మి ప్రజల్ని దోచుకుంటున్నారు. కాని, మడనూరు యువజన సంఘంవారు యీ దోపిడీని అరికట్ట నిశ్చయించుకున్నారు.

ఒంగోలులోవున్న సూపర్ కంపెనీ యజమానుల వద్దకు వీరువెళ్ళి, కంపెనీ రేటుకు, అనగా బస్తా 1 కి రు 24-6-0 చొప్పున ఇచ్చేటట్లు ఒప్పించారు. ఈ సరుకును యువజన సంఘంవారు మడనూరు తీసుకొచ్చి, బస్తా 1 కి రు 25-0-0 చొప్పున (ఖర్చులకు బస్తా 1 కి 0-9-6) విక్రయించారు. గ్రామస్థుల కిది ఒక ముఖ్య విజయం. స్థానిక వ్యాపారుల అధిక లాభాలకు సమ్మెటపెట్టు.

సాముదాయక జరిమానాలు రద్దుకావాలి

"జపాను ఫాసిస్టులు భారతదేశంపై దండయాత్ర సాగిస్తున్నారు. జపాను దురాక్రమణవల్ల భారతదేశానికి కలుగబోయే ప్రమాదం మాకు తెలుసు. ఈ దుష్ట ఫాసిస్టుల బారినుండి దేశాన్ని రక్షించుకోటానికి మేము సంసిద్ధంగా ఉన్నాము. ఫాసిస్టు దురాక్రమణకు అవకాశం కల్గించే ఏపనినైనా సరే మేము ఎదుర్కొంటాము. కాని— ప్రభుత్వము అవలంబించే పనికిమాలిన పద్ధతులవల్ల ప్రజల్లో ఫాసిస్టు విద్వేషం చల్లబడిపోతోంది. ప్రతిఘటనాశక్తి తగ్గుతోంది. నైతికశక్తి నశిస్తోంది. అందువల్ల- ఆరాచక చర్యలతో సంబంధంలేని అమాయక ప్రజాసామాన్యంపై- సాముదాయక జరిమానాలు విధించటమూ, బలవంతాన వసూలు చేయటమూ దేశానికి చాల నష్టం కాబట్టి వెంటనే సాముదాయక జరిమానాలు రద్దుచేయాలి."

ఈవిధంగా, దివితాలూకా రైతుసంఘం తరపున కృష్ణాజిల్లా కలెక్టరు వద్దకు తాలూకాలోని 9 గ్రామాలనుంచి రాయబారంవెళ్ళిన 20 మంది ప్రతినిధులు నొక్కి చెప్పారు.

కలెక్టరుగారు ఈ విషయము నా ప్రభుత్వానికి తెలియజేస్తా మన్నారు.

"కాని ఇంతమాత్రానే ప్రయోజనంలేదనీ గ్రామస్థులందరూ ఐక్యతతో కృషిచేసిననాడే సాముదాయక జరిమానాలను రద్దుచేయించుకోగల్గుతామనీ, కాన ఐక్యమై ఒత్తిడి తీసుకురావాలనీ, దివితాలూకా రైతుసంఘ కార్యదర్శి కె. గోపాలరావుగారు వ్రాస్తున్నారు.

ఆత్మకూరు తాలూకాలో ఆహారసమస్య

నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలూకాలో ఆహార సమస్య విషమరూపం దాల్చింది. సకాలంలో వర్షాలు లేకపోవటంవల్ల పంటలు చెడిపోయాయి. ధాన్యం ధరలు పెరిగిపోవటంవల్ల బీదరైతులు తిండికి గింజలు కూడా కొనుక్కోలేక గిజగిజలాడుతున్నారు. రుణమో పణమో చేసి పొట్టగడుపుకుందామనుకున్నా అప్పుకూడా పుట్టడంలేదు.

అధికాహారోత్పత్తికి సాగుకిచ్చే బంజరు భూముల్ని సాగుచేసుకొని నాల్గుగింజలు పండించుకుందామనుకుంటే పెద్దరైతులే ఎగబడి వాటిని సాగుచేసుకొంటున్నారు. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో చిక్కుకొని ప్రభుత్వాధికారుల దగ్గరకెళ్ళితే బండబూతులు తప్ప మరేమీ ఫలితం కన్పడటంలేదు.

యీ పరిస్థితులతో అవస్థలు పడుతున్న 7 గ్రామాలలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు ఖండవల్లి కృష్ణారావు, బి. శంకరయ్యగార్లు, రైతుల సమావేశాలను ఏర్పాటుచేసి తిండి సంపాదించుకోటానికి ఐక్యతతో పనిచేయాల్సిన అవసరాన్ని గురించి వివరించారు.

డిటెన్షన్లు: విద్యార్థుల ఆందోళన

డిటెన్షను విధానం నశించాలనే ఆందోళన విద్యార్థుల్లో చాలకాలంనుంచి కొనసాగించబడుతోంది. యీ దిక్కుమాలిన డిటెన్షను విధానంవల్ల- విద్యార్థులకు ప్రయోజనం లేకపోవటమేకాకుండా ఎంతో హానికూడా కల్గుతోంది. పరువు ప్రతిష్ఠలకోసం ప్రాకులాడే ప్రధానోపాధ్యాయులకు యీ డిటెన్షనుపద్ధతి మహచక్కగా ఉపయోగపడుతోంది.

యీనెల 5 వ తారీఖున భీమవరంలో విద్యార్థుల సంరక్షకులు హెడ్మాస్టరుగారిని సందర్శించి డిటెన్షను లేకుండా చేయమన్నారు. ఆయనకు వీరి విజ్ఞప్తులు చెవికెక్కలేదు. దానిమీద- స్కూలుఫైనల్ విద్యార్థులంతా సమ్మెచేశారు. డి. ఇ. ఒ. గారి వద్దకు డిటెన్షను లేకుండా చేయించమని విద్యార్థి సంఘ ప్రతినిధులను రాయబారం పంపారు. డి. ఇ. ఒ. గారు కనీసం సప్లిమెంటరీ విద్యార్థులనైనా పరీక్షకు పంపే ఏర్పాట్లు చేస్తానని వాగ్దానంచేశారు. అందువల్ల విద్యార్థులంతా స్కూలుకు హాజరయ్యారు. దేవుడు వరమిచ్చినా పూజారి వరమియ్యడన్నట్లు- హెడ్మాస్టరుగారుమాత్రం డిటెన్షను చేసి తీర్తానని పంతంపట్టారు.

దానిమీద విద్యాశాఖాధికారులకు విద్యార్థి సంఘం తరపున విజ్ఞప్తులు పంపారు.

రాజమండ్రి విద్యార్థులు

వ్రాసుకోటానికి కాగితాలు దొరకటంలేదు. రాత్రుళ్లు చదువుకోటానికి కిరోసిన్ అంతకుముందే శూన్యం.

ఇక విద్యార్థుల పరిస్థితి ఎలా ఉంటుందో చూడండి!

అందుకనే రాజమండ్రి ఆర్ట్సు కాలేజీ విద్యార్థులు కిరోసిన్, పేపర్లూ కో-ఆపరేటివ్ స్టోర్సుద్వారా సప్లయి చేయించమని ప్రిన్సిపాలుగారి వద్దకు రాయబారం వెళ్ళారు. ప్రిన్సిపాలుగారు యీ యిబ్బందులు తీర్చటానికి తగిన ప్రయత్నాలు చేస్తానన్నారు.

ప్రేలుడు బాంబుల నుండి రక్షణ

(కామ్రేడ్ జె. సత్యనారాయణ)

కలకత్తా అనుభవాలనుబట్టిచూస్తే, జపాన్ విశేషంగా 25 పౌనులనుండి 100 పౌనుల వరకూ బరువుగల "ఆంటి పెర్సనల్" బాంబులు ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఈ బాంబులు ముఖ్యంగా ప్రజల ప్రాణాలు తీయడానికే అను విషయం నిర్వివాదాంశం. పైగా ఈ బాంబులు ప్రయోగించడంలో పట్టణం అంతా చెల్లాచెదరుగా జల్లినట్లు తెలుస్తోంది. దీనిబట్టి చూస్తే, భారత ప్రజల విషయంలో జపాను ఫాసిస్టులు అవలంబిస్తున్న రాక్షసవిధానం బోధపడుతుంది.

కాబట్టి దీనినుండి రక్షణవిధానం మనం తెలుసుకోవాలి. ముందు ఈ బాంబులనుండి నష్టం తగ్గించుకోడానికి ఎట్టి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిసికొని, వాటిని అవలంబించాలి. పైరకపు బాంబులలో బాంబు ముక్కల ప్రభావం చాల హెచ్చుగా ఉంటుంది. వీటి నుండి రక్షించుటకు ఈదిగువ జాగ్రత్తలుతీసుకోవాలి.

1. ఇటిపునాదులలోఉన్న గదులలోఉండాలి లేదా,

2. 12 అంగుళాల మందముకల మద్దతు కాంక్రీటు (Reinforced concrete) గోడలుకలగదులు లేదా,

3. 15 అంగుళాల మందంకల సాధారణ కాంక్రీటు గోడలగదులు లేదా,

4. 13½ అంగుళాల మందంగల గట్టి యిటుక, లేక రాతిగోడల (1 పాలు సిమెంటు 3 పాళ్లు సున్నము, కలిపి కట్టినవి) గదులు లేదా,

6. పై మందమునకు తక్కువ ఉన్నచో, రక్షణగది గోడలచుట్టూ కనీసం మరొక యిటుక గోడ అయినా రక్షణ ఉండాలి. లేనిచో బలహీనమయిన గోడలకు 3½ అంగుళాలు తక్కువకాని మందముగల యిసుకబస్తాల వరుసలు రక్షణనిస్తాయి.

కార్మికుల యిళ్ళలోనూ, పల్లెలలోనూ, పై రకపు గదులు దొరకడం దుర్లభం. కాబట్టి అట్టిచోట వారి యిండ్లకు కొంచెం దూరంలో (యిళ్లుకూలితే వాటిపై పడకుండా) కందకాశ్రయాలు నిర్మించాలి. అంతే, కందకాలు త్రవ్వి పైకప్పు ఏర్పాటుచేయాలి. కప్పు అంటే, కందకంపైన యినపరేకులో, బల్లలో, చెక్కకొమ్మలో, దగ్గరగా పేర్చి వాటిపై సుమారు 18 అంగుళాల మందాన్ని మట్టి కప్పితే సరిపోతుంది. భూమిలోపల కందకం 4½ అడుగులు లోతుండాలి. వెడల్పు 2 అంగుళాలు చాలును. దీనిగోడలు యినపరేకులతోనో, యిటుక గోడలతోనో, బల్లకూర్పులతోనో, కనీసం వెదురు అల్లికతోనైనా పడిపోకుండా బలపర్చబడాలి. రెండు గోడలకూ మధ్య అడ్డుదూలాలు, లేక చిన్న అడ్డు గోడలూ, ఏర్పాటుచేయబడాలి. ఇటువంటి కందకాశ్రయం మంచి రక్షణ స్తుంది.

కందకాలకు పైకప్పు యేర్పాటు చేయకపోతే, కనీసం చెట్లక్రిందనైనా కందకాలు త్రవ్వబడాలి. వీటి భుజములు 25 అంగుళాలు మించి పొడవుండరాదు. ఇండ్లలో వుండేవారు రక్షణ తీసికోవడానికి, వారు వీటిని 3 నిమిషములలోపల చేరే దూరంలో ఉండాలి. వీటిలో రక్షణతీసికొనే వారిసంఖ్యకు తగినట్లుగా యివి యేర్పరచబడాలి. పైనచెప్పిన గదులలోనూ కందకాలలోనూ గోడలనంటి కూర్చోరాదు.

మద్దతు కాంక్రీటు పైపులు, నూతివరలు, 50 గాలన్లుపట్టే ఆయిలు డ్రమ్ములు, స్వల్పంగా భూమిలో పాతి, వాటిలో రక్షణతీసికొనవచ్చు. కొండగుహల్లోనూ, రోడ్లవంతెనలక్రిందకూడా మంచి రక్షణ దొరుకుతుంది.

పైన చెప్పిన రక్షణలేవీ దొరకనప్పుడు బోర్లపడుకోవాలి. ఇట్లు పడుకొనేటప్పుడు శరీరం బిగపట్టి ఉంచరాదు. తల, రొమ్ము భూమిపై ఆనరాదు. మోచేతులపై ఆనుకొని రెండు అరచేతులతోను చెవులు గట్టిగా మూసుకోవాలి. తలను సాధ్యమయినంత క్రిందుగా ఉంచాలి. కళ్లుమూసుకోవాలి. దోపి కళ్ళ అద్దములు తీసివెయ్యాలి. నోరుతెరచి ఉంచడానికి దంతమధ్య ఏదయినా (పైపంచ మొదలైనవి) ఉండాలి. మెత్తని ప్రదేశంలో పడుకోవడం మంచిది.

అంతేగాకుండా పల్లపు ప్రదేశంలోగాని దేని చాటుననైనా కాని, పడుకోవడం అత్యవసరం. ఇందువల్ల నేలబారుగా పోపు జపానుదాయి ధునకలనుండి కూడా రక్షణ పొందవచ్చు.

Published by Katragadda Rajagopala Rao, and Printed by The Popular Printers, Governorpet, Bezwada.

END OF ISSUE